ప్రముఖ మాస పత్రిక
భారతి
చదవండి

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

విజయవాడ
గురువారం
9-5-1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. No. 49

సంపుటం : 61
సంచిక : 37
పుటలు : 4
వెల : 18 పైసలు

దేశవ్యాప్తంగా రైల్వే సమ్మె ప్రారంభం : పాసింజర్ రైళ్ల నడకపై ప్రభావం లేని స్థితి

న్యూఢిల్లీ, మే 8 : నిర్ణీత కార్యక్రమం ప్రకారం నేటి ఉదయం ఆరు గంటలకు ప్రారంభమైన రైల్వే పనివారల సమ్మె ప్రభావం వివిధ ప్రాంతాలలో ఒకేవిధంగా లేదని తొలివార్తలు తెలుపుతున్నాయి.

పాసింజర్‌రైళ్ల రాకపోకలపై సమ్మె ప్రభావం ఏమీ లేనట్లే కనిపిస్తున్నది. వస్తు రవాణా అవిచ్ఛిన్నంగా సాగగలందులకుగాను రైల్వేఅధికారులు ఈ వరకే పాసింజర్ సర్వీసులను అత్యవసర కనీస స్థాయికి అగ్గించివేశారు.

అయితే స్థూలంగా చూస్తే రైళ్లు నిర్ణీత సమయంకన్నా ఆలస్యంగా నడుస్తున్నాయి.

అందరికన్నా హెచ్చుగా యిబ్బందిపడలయిన వారు బొంబాయి సబర్బన్ రైళ్లప్రయాణికులు. ప్రతిరోజూ వీటిలో 30 లక్షలమంది ప్రయాణం చేస్తారు. నిన్నరాత్రి నుంచి ఇవి నిల్చిపోయాయి. ఈ నిల్చిపోయిన రైళ్లు కేంద్ర రైల్వే, పశ్చిమ రైల్వేలకు చెందినవి.

అయితే దూరాలకు వెళ్లివచ్చే రైళ్లు మామూలుగానే నడుస్తున్నాయని ఉభయ రైల్వేలు ప్రకటించాయి. వాటిలో నాలుగు రైళ్లు సమ్మె ప్రారంభమైన మూడున్నర గంటలలో బొంబాయి చేరాయి.

పశ్చిమ రైల్వేకు చెందిన, నేడు బొంబాయి చేరవలసిన మరికొన్ని రైళ్లను మార్గ మధ్యంలో గుజరాత్‌లోని స్టేషన్‌లలో క్రమబద్ధం చేయడం జరుగుతున్నది.

కేంద్ర రైల్వేకు చెందిన దక్షిణ విభాగంలో సిబ్బందిలో అత్యధిక భాగం అర్ధరాత్రి తర్వాత పని నిల్చివేయడంతోనూ—బొంబాయిమధ్య రైళ్ల రాకపోకలు స్తంభించి పోయాయి.

దక్షిణ మధ్యరైల్వేలోని హుబ్లీ,సోలాపూర్, సికింద్రాబాద్ డివిజన్‌లలో పరిస్థితి "చాలా ఆనందదాయకంగా" ఉన్నదని అధికారులు తెలిపారు.

కలకత్తా, ఢిల్లీ, బొంబాయి నుంచి వచ్చే ఎక్స్‌ప్రెస్ రైళ్లు సహా ముఖ్యమైన రైళ్లు వేళలు తప్పకుండా వచ్చినట్లు హైదరాబాద్ నుంచి తెలియ వచ్చింది.

సమ్మె ఆరుగంటలకు ప్రారంభమవుతున్నప్పటికీ విజయవాడ నుంచి ఉదయం ఆరు గంటలకు బయలుదేరే గోల్కొండ ఎక్స్‌ప్రెస్ యథావిధిగా బయలుదేరింది.

ఢిల్లీ నుంచి వచ్చే గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, మద్రాసు నుంచి పోయే గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ పెక్కు గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి.

తూర్పున, ఉత్తరాన సమ్మె ప్రభావం స్వల్పమాత్రంగానే ఉన్నట్లు కనిపిస్తున్నది.

రైళ్ల రాకపోకలపై సమ్మె ప్రభావం "అతి స్వల్ప"మని కలకత్తాలో తూర్పురైల్వే ఆగ్నేయరైల్వేల అధికార ప్రతినిధులు పేర్కొన్నారు. దూర ప్రాంతాలకు పోయివచ్చే రైళ్లు, సబర్బన్ రైళ్లు మామూలుగానే నడుస్తున్నాయని వారు తెలిపారు.

సమ్మె ప్రభావం ఏమీ లేదని రైల్వే ఏర్పాలవారు అన్నారు. అయితే దూర ప్రాంతాల నుంచి వచ్చిపోయే రైళ్లు ఆలస్యంగా దున్నాయని వారు అంగీకరించారు.

సమ్మె పిలుపునట్ల ఉద్యోగుల సముఖత్వం అత్యంత స్వల్పమని చండీఘర్‌లో అధికారులు చెప్పారు.

ఎ. ఐ. ఆర్. ఎఫ్. అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెస్‌ను యితర రైల్వే అయిదురోజుల క్రింద అరెస్టుచేసినరోజే మద్రాసులో రైల్వే సిబ్బంది సమ్మె అనధికారికంగా ప్రారంభమైంది. అందువల్ల రైళ్ల రాక పోకలు ఈ వరకే దెబ్బతిన్నాయి.

అయితే పరిస్థితి తగినంతగా ఎదుర్కొనగలమని, దూర ప్రయాణాలు చేసే రైళ్లను నడపగలమని, సబర్బన్ సర్వీసుల నడక సంఖ్యను పెంచగలమని దక్షిణ రైల్వే అధికారులు ఆశిస్తున్నారు.

ఇదిలా వుండగా పెరంబూరులోని ఇంటెగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీలోను (13000 మంది కార్మికులు), కారేజవర్క్స్‌లోను పూర్తిగా సమ్మె జరుగుతున్నది.

కేరళలోని ఒలవకోట్ డివిజన్‌లో పెక్కుమంది కార్మికులు రెండు రోజుల కిందటనే సమ్మె ప్రారంభించారు. నేడు వారితో మరికొంత మంది చేరారు.

మరికొన్ని అరెస్టులు

ఇదిలా వుండగా వివిధప్రాంతాలలో నేడు మరికొన్ని అరెస్టులు జరిగాయి. తిరుపాపాదులో 211 మంది రైల్వే ఉద్యోగులు, కార్మిక సంఘాలకు చెందిన వారిని అరెస్టు చేయటం జరిగింది.

వారిలో అయిదుగురిని అలహాబాదు జంక్షన్ ప్లాట్‌ఫారంలో ఒకదానిపై ప్రదర్శన జరిపినందుకు అరెస్టు చేయడం జరిగింది.

ఢిల్లీ జంక్షన్‌లో రైళ్ల రాకపోకలకు అవరోధం కలిగించినందుకు 12 మంది రైల్వే కార్మికులను అరెస్టు చేయడం జరిగింది.

విదేయులయిన కార్మికులను బెదిరించి ఒత్తిడి చేస్తున్నారన్న ఆరోపణపై ఉత్తర రైల్వేకు చెందిన అరవైమంది కార్మికులను గడచిన మూడు రోజులలో బర్తరఫ్ చేయడం జరిగిందని ఢిల్లీలో అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

కాగా, సమ్మె కాలంలో 30 శాతం పాసింజర్ రైళ్లను, 50 శాతం గూడ్సు రైళ్లను నడపడం జరుగుతున్నది. నిత్యజీవితావసర వస్తు రవాణాకు సదుపాయం కలిగే నిమిత్తం అవసరమైతే పాసింజర్ రైళ్లను మరో 10 శాతం తగ్గించే ఆలోచన కూడా వున్నది.

థర్మల్ విద్యుత్ కేంద్రాలకు దెబ్బ

న్యూఢిల్లీ, మే 8: దేశంలోని దాదాపు అన్ని థర్మల్ విద్యుత్ కేంద్రాలలోను ఎనిమిది రోజులవరకు సరిపోగల బొగ్గు నిల్వలు కలవని తెలుస్తున్నది. రైల్వే సమ్మె ప్రారంభం కానున్నదనగా, ముందు జాగ్రత్త కోసం రైల్వే వారు తీసుకున్న చర్యలు కారణంగా ఈ మాత్రం బొగ్గు నిల్వలు చేరినట్లు చెబుతున్నారు. ఎనిమిది రోజులలో రైల్వే సమ్మె పరిష్కారం కాగలదని కేంద్రఉక్కు—గనుల శాఖ వారు ఆశిస్తున్నారు.

రాజమండ్రిలో రైల్వేవారి నిరాహారదీక్ష

రాజమండ్రి, మే 8: రైల్వే సమ్మె సందర్భంగా అరెస్టు చేసిన 34 మంది రైల్వే పనివారిని సెంట్రల్ జైలులో ఉంచారు. కేంద్ర నాయకుల అరెస్టుకు నిరసనగా వారు 24 గంటల నిరాహార దీక్ష జరిపారని తెలుస్తున్నది. ముందు జాగ్రత్త చర్యగా ఆరుగురు రైల్వే పనివారిని నిర్బంధంలోకి తీసుకున్నారు. రైల్వే ఆస్తుల భద్రతకు తగు రక్షణ ఏర్పాటు చేశారు. (స్వ.)



దక్షిణ రైల్వేలో సమ్మె పరిస్థితి

మద్రాసు, మే 8 : నేడు రైల్వే సిబ్బంది సమ్మె ప్రారంభమైన మొదటి 7 గంటలలోను దక్షిణ రైల్వేలో రైళ్ల సర్వీసులు బాగా తగ్గినట్లుగాయని, కొన్ని కేంద్రాలలో సిబ్బంది పెద్ద ఎత్తున పనికి హాజరు కాలేదని, అయితే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని తెలుస్తోంది.

మే 3వ తేదీన కార్మిక నాయకుల అరెస్టు జరిగినప్పటి నుంచి ఈ ప్రాంతంలో రైల్వే సర్వీసులకు అంతరాయం కలిగింది.

అయితే గత అయిదు రోజుల అనుభవాన్ని పురస్కరించుకొని సమ్మెవల్ల ఉత్పన్నమయ్యే పరిస్థితులను ఎదుర్కొనవచ్చునని సీనియర్ రైల్వే అధికారులు ఆశాభావంలో ఉన్నారు.

ఒల్వకోట డివిజన్‌లో రైల్వే స్తంభన కొనసాగుతున్నట్లు తెలియవచ్చింది. మంగళూరులో మూడవరోజున సమ్మె జరుగుతోంది. మదురై డివిజన్‌లో 10 స్టేషన్లకు సిబ్బంది తాళాలు వేసినట్లు తెలుస్తోంది. మైసూరు డివిజన్‌లో పనికి చాలా తక్కువ మంది సిబ్బంది హాజరయారు. అక్కడ లోకో, ఇంజనీరింగ్ సిబ్బంది ఎక్కువమంది పనిలోకి వచ్చినట్లు తెలుస్తోంది

పెరంబూర్‌లోని ఇంటిగ్రల్ కోచ్‌ఫ్యాక్టరీలో 13 వేలమంది సిబ్బందిలో అత్యధిక సంఖ్యాకులు సమ్మె చేస్తున్నారు. గత అయిదు రోజులుగా అత్యవసర నిర్వహణ సిబ్బంది మాత్రం హాజరవుతున్నారు.

మద్రాసు సెంట్రల్ ఎగ్మూర్ పెర్మినస్ వద్ద కాబిన్లు పోలీసుకాపలాతో మామూలుగా పనిచేస్తున్నవి. అయితే ఇక్కడి లోకోయార్డులు మాత్రం నిర్మానుష్యంగా ఉన్నాయి. ఎగ్మూర్ రైల్వేస్టేషన్, దాని పరిసరాలలోని రైల్వే కాలనీల రక్షణకు గట్టిబందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీనియర్ పోలీస్ అధికారి ఒకరు చెప్పారు.

దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయంలో మూడవ తరగతి నాల్గవతరగతిసిబ్బంది మామూలుగా పనికి హాజరయ్యారు.

మద్రాసులో

మద్రాసు, మే 8 : కాంగ్రెసు కార్యకర్తలు, విద్యార్థులు, సబంటర్లు నేటి ఉదయం పెరంబూర్ ప్రాంతంలో, అంటే రైల్వే వర్క్‌షాపులు, కార్యాలయాలు విరివిగా వున్న ప్రాంతంలో ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి. రామయ్య నాయకత్వాన పూర్తిగేంద్రపు జరిపి రైల్వే సమ్మె తగదని పిల్చిపి చేశారు. ప్రధాని నాయకత్వాన్ని బలపరచాలని, రైల్వే సిబ్బంది పనులలోకి వెళ్లాలని నినాదాలుచేశారు.

రైలుడ్రైవరుకు కరెన్సీనోట్ల హారంతో సత్కారం

కొచిన్, మే 8 : ఢిల్లీ, బొంబాయి, బెంగుళూరు ఇతర దూర ప్రాంతాలలో చిక్కుకుపోయిన ప్రయాణికులను తీసుకుని ప్రత్యేక రైలులో నిన్న మధ్యాహ్నం ఎర్నాకుళం జంక్షన్‌కు వచ్చిన రైలుఇంజన్ డ్రయివరును ఆనందోత్సాహపూరితులైన ప్రయాణికులు కరెన్సీనోట్ల దండతో సత్కరించారు.

20 బోగీలతో 1200 మంది ప్రయాణికులతో ఈ రైలు ఇక్కడకు వచ్చింది.మార్గ మధ్యంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొని తమను క్షేమంగా తీసుకువచ్చిన డ్రయివర్‌పట్ల కృతజ్ఞతగా తాము ఈ కరెన్సీ నోట్ల దండ వేసినట్లు ఒక ప్రయాణికుడు చెప్పాడు.

హుబ్లి - గుంతకల్ రైలుకు అవరోధం

బళ్లారి, మే 8 : నిన్న ఉదయం బళ్లారి నుంచి బయలుదేరిన హుబ్లి—గుంతకల్ రైలు అయిదు గంటల సేపు బంటనహాల్ వద్ద ఆగిపోయింది. సిగ్నలింగ్ ఏర్పాట్లు లేనికారణంగా ఈ రైలు ప్రక్కస్టేషన్ అయిన గుంతకల్ చేరుకొనలేక పోయింది. గుంతకల్‌లోని సీనియర్ అధికారి వెళ్లి సిగ్నలింగ్ ఏర్పాటు చేయవలసి వచ్చింది. బళ్లారి రైల్వే సిబ్బంది ప్రయాణికులకు తగు సౌకర్యాలు కల్పించారు.

మహారాష్ట్రలో ఆహారధాన్యాల నిల్వలు

బొంబాయి, మే 8 : బొంబాయి నగరంలో నెలరోజులకు సరిపడిన ఆహారధాన్యాలు కలవని, మహారాష్ట్ర జిల్లాలలో కనీసం 15 రోజులకు సరిపడిన ఆహార ధాన్యాలు నిల్వచేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం విధాన కార్యదర్శి శ్రీ డి. సాతే పత్రికా విలేఖరుల గోష్ఠిలో చెప్పారు.

బొగ్గు, పెట్రోలియం ఉత్పత్తులు, ఎరువులు వంటివి కూడా కనీసం రెండు వారాలకు సరిపడ నిల్వచేసినట్లు ఆయన చెప్పారు.

మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్‌లతో కూడిన బొంబాయి మండలంలో 6లక్షల టన్నుల ఆహారధాన్యాలు నిల్వకలవని నెలరోజులకు సైగా ఇవి సరిపోతాయని ఆహార సంస్థ అధికారులు చెప్పారు.

వలుగురు స్టేషన్‌మాస్టర్ల అరెస్టు

త్రివేంద్రం, మే 8 : దేశరక్షణ నిబంధనల క్రింద రాష్ట్రంలోని వివిధప్రాంతాలలో నిన్న నలుగురు స్టేషన్‌మాస్టర్లను, ఇద్దరు గుమాస్తాలను అరెస్టుచేశారు. ఇద్దరాడ్, చెరువత్తూర్, త్రిక్కరివూర్, కవ్వాయ్‌నాడ్ స్టేషన్ మాస్టర్లను, అవేర, పప్పినిస్సేరి స్టేషన్లలోని ఇద్దరు గుమాస్తాలను అరెస్టు చేశారు.

తమిళనాడులో వలంటీర్‌దళం

మద్రాసు, మే 8 : రైల్వే సమ్మెకాలంలో విదేయులైన రైల్వే కార్మికులకు, ప్రయాణికులకు సహాయ పడేందుకు ఒక వలంటీర్‌దళాన్ని తమిళనాడు కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసింది.

రైల్వే సమ్మె జాతీయ వ్యతిరేక శక్తులు కల్పించిన సవాలు అని టి. ఎస్. సి. సి. అధ్యక్షుడు శ్రీ వి. రామయ్య ఈ వలంటీర్‌దళాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అన్నారు.

రైల్వే సమ్మెపై చర్చకు పార్లమెంటు ఉభయ సభలలో ప్రతిపక్షాల విఫలయత్నం; వాకౌట్

న్యూఢిల్లీ, మే 8 : రైల్వే సిబ్బంది సమ్మెను గూర్చి చర్చించే అవకాశం అభిచనందుకు నిరసనగా ఈ వేళ పార్లమెంటు ఉభయసభల నుంచి ప్రతిపక్ష సభ్యులు నిష్క్రమించారు. రెండు సభలలోనూ వెంటనే గందరగోళం ఈ విధంగా పతాకస్థాయిని అందుకున్నది.

లోక్‌సభలో వివిధ ప్రతిపక్షాల ప్రతినిధులు ఒకవాయిదా తీర్మానం ద్వారా ఈ విషయాన్ని చర్చకు తీసుకు రావడానికి 75 నిమిషాల సేపు విఫల ప్రయత్నం చేశారు.

కొన్ని రోజుల క్రితం ఒకవాయిదా తీర్మానం ద్వారా ఈ విషయాన్ని చర్చించడం జరిగిందనే కారణంగా సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ ప్రతిపక్ష సభ్యులవాదాన్ని తోసిపుచ్చారు.

సభలో ఉభయ పక్షాలవారు ఒకరిపై ఒకరు కేకలు వేసుకున్నారు. సభాపతితో వాదానికి దిగారు. తమవర్గం సభ్యుల మాట్లాడుతున్నప్పుడు హర్షధ్వానాలు చేస్తూ, ఎదుటి వర్గం సభ్యులు మాట్లాడుతున్నప్పుడు ఆగ్రహావేశాలు ప్రదర్శించారు. వేళన చేశారు. అంతా గందరగోళంగా తయారైంది.

రాజ్యసభలో జనసంఘం (సి. పి. ఐ (ఎం) బి. కె. డి., ఎస్. ఎస్. పి.ల సభ్యులు రైల్వే సిబ్బంది సమ్మె పూర్తిగా విజయవంతమైనదని" తెల్పుతూ దానిపై ప్రభుత్వం ఒక ప్రకటన చేయనందుకు నిరసనగా సభనుంచి నిష్క్రమించారు.

దేశానికంతకు ఆందోళన కలిగిస్తున్న ఈ సమస్యపై చర్చ జరిపేందుకు సభా కార్యకలాపాలను తాత్కాలికంగా నిల్చివేయాలని కొందరు సభ్యులు సూచించిన మీదట ప్రారంభమైన గలభా ఈ నిష్క్రమణకు దారి తీశాయి.

ప్రభుత్వానికి ఏ విధమైన ఆదేశం ఇవ్వాలని తాము అనుకోనడంలేదని, అయితే ప్రభుత్వమే తనకు ఒక ప్రకటన చేయగలదని భావిస్తున్నామని ఉపాధ్యక్షుడు శ్రీ జి. మురహరి అన్నారు.

ప్రశ్నోత్తరాల సమయం తరువాత శ్రీ రాజనారాయన్ ఈ విషయం ప్రస్తావిస్తూ సమ్మె పరిస్థితిని గూర్చి చర్చించడానికి సభా కార్యకలాపాలను తాత్కాలికంగా రద్దు చేయాలని సూచించారు.

దాదాపు 30 లక్షల మంది రైల్వే ఉద్యోగులు సమ్మె చేస్తున్నారనీ, సుమారు పదివేల మంది జనాన్ని అరెస్టు చేసి, జైలులో పెట్టారనీ ఆయన అన్నారు.

ప్రభుత్వం ఒక ప్రకటన చేయాలని జనసంఘం సభ్యుడు శ్రీ తెంగ్రి కోరారు. "నూటికి నూరుపాళ్లు విజయవంతమైన ఈ సమ్మె అసాధారణమైన అత్యవసర పరిస్థితిని సృష్టించిందని (శ్రీనివేన్‌ఘోష్ అంటూ ఈ విషయమై ప్రధానమంత్రి ఒక ప్రకటన చేస్తేనే తమకు సంతృప్తి కలుగుతుందన్నారు.

ప్రభుత్వం ఒక ప్రకటన చేయడం సముచితమని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు. సమ్మె పూర్తిగా విజయవంతం అయినట్లు, తమకు సమాచారం అందిందనీ, ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తే అది వచ్చి అబద్ధం చెబుతున్నదో, నిజం చెబుతున్నదో పార్లమెంటు నిర్ణయించుకోగలుగుతుంది కాబట్టి ప్రభుత్వ ప్రకటనకు తాము అధిక ప్రాముఖ్యం ఇస్తున్నామని కూడా ఆయన తెలిపారు.

సమ్మెను తాము సమర్థించడం లేదని శ్రీ మహావీర్‌త్యాగి అంటూ పరిణామాలను ప్రభుత్వం సభవారికి తెలియజేయడం అవసరమన్నారు.

"ధరలూ, అల్లరులూకూడా పెరిగిపోతున్నాయని బాధ పడలేక సన్యాసం పుచ్చుకున్నాను!"

దక్షిణ మధ్యరైల్వే సిబ్బంది సమ్మె ప్రారంభం: నాంపల్లిలో మామూలు హాజరు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8: దక్షిణమధ్య రైల్వే సిబ్బంది నేటి ఉదయం ఆరు గంటలనుండి సమ్మె ప్రారంభించారు. సికింద్రాబాద్ స్టేషనుకు హావుర, ఢిల్లీ, బొంబాయి నుండి రావలసిన ఎక్స్‌ప్రెస్ రైలు బండ్లు సహారాకి వచ్చాయని స్టేషను మాస్టరు చెప్పారు. సికింద్రాబాద్ నుండి బెంగుళూరు—మన్మాడ్ వెళ్లే రైలు బండ్లు కూడా సహారాకి వెళ్లాయి. నాంపల్లిలో రెండు బండ్ల మందికి పైగా ఉన్న సిబ్బంది లందరూ పనికి వచ్చారని స్టేషన్ అధికారి చెప్పారు. టికెట్‌లను మామూలుగానే అమ్ముతున్నారు.

దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి. ఎస్. కౌల్ విధుల సక్రమంగా నిర్వహించే ఉద్యోగులకు పూర్తి రక్షణ యిస్తామని అభయమిచ్చారు. రైల్వే కాలనీలోను స్టేషనులు చుట్టు ప్రక్కల పోలీసు బందోబస్తు చేశారు. గస్తీ పోలీసులు ఆయా ప్రాంతాలలో తిరుగుతూనే ఉన్నారు. రైల్వే కాలనీలలో పోలీసు కేంద్రాలు కూడా తెరిచారు.

కీలక వైర్‌లెస్ కార్యాలయాలు, టెలిఫోను ఎక్స్ఛేంజులు, వర్క్‌షాపులు, ముఖ్యమైన రాబిన్‌సవద్ద తగిన పోలీసు బందోబస్తు ఉంది. సూడ్సు రైళ్ల వెంట రైల్వే రక్షక దళం, ప్రయాణికుల రైలు బండ్ల వెంట రాష్ట్ర పోలీసు దళం కాపలా ఉంటున్నారు.

(7వ కాలం తరువాయి)

వచ్చింది. బొంబాయికి బయలుదేరి వెళ్లింది.

సికిందరాబాద్—బెంగుళూరు ఎక్స్‌ప్రెస్‌ను ద్రోణాచలం వద్ద నిలుపుచేశారు. దానిని గుంతకల్లు నుండి తిరిగి నడుపుతున్నారు. దాదర్—మద్రాస్ ఎక్స్‌ప్రెస్‌కూడా ప్రయాణం సాగిస్తున్నది. బొంబాయి — మద్రాసు జనతా ఎక్స్‌ప్రెస్‌కూడా ప్రయాణంచేస్తున్నది.

కౌల్ వివరణ

సమ్మె జరిగితే అదనంగా పనిచేసే రైల్వే పరిపాలనకు సూకరించమని రెండవశ్రేణి అధికారులు చెప్పారని శ్రీ కౌల్ అన్నారు. పదవీ విరమణ చేసిన రైల్వేపనివారు సర్వీసుల నిర్వహణకు సేవచేస్తామని తగినంతమంది ముందుకు వచ్చారని ఆయన అన్నారు.

కరపత్రం

సమ్మె జరుగుతుండగా పనిలో పాల్గొనే వారు తీవ్ర పరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని ఒక కరపత్రం పేర్కొన్నది. సమ్మెదారుడు జారీ చేసినట్టు చెప్పుకున్నారు. విదేయులయిన పనివారి భార్యల గౌరవానికి కూడా భంగం వాటిల్ల గలదని బెదిరించారట.

జంటనగరాలు

సికిందరాబాద్, హైదరాబాద్, కాచిగూడా, మఖుదాలీ స్టేషనులలో అందరు పనికి హాజరయ్యారు. మిగతా చోట్ల లోకోయార్డింగ్ సిబ్బంది, లోకో షెడ్‌లోను హాజరు బాగానే ఉంది. లాలాగూడా వర్క్‌షాపులో మాత్రం 3384 మందిలోను 150 మంది సూపర్‌వైజర్ పనివారు మాత్రం హాజరయ్యారు.

"ధరలూ, అల్లరులూకూడా పెరిగిపోతున్నాయని బాధ పడలేక సన్యాసం పుచ్చుకున్నాను!"

మద్రాసు— న్యూఢిల్లీ, దాదర్—మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లు, హైదరాబాద్—న్యూఢిల్లీ

(మిగతా 2 వ పేజీలో)

దక్షిణ మధ్య రైల్వేలో 12 మంది ఉద్యోగుల బర్తరఫ్

హైదరాబాద్, మే 8 : "విదేయులయిన కార్మికులను రెచ్చగొట్టినందుకు బెదిరించినందుకు" దక్షిణ మధ్య రైల్వేలో 12 మంది ఉద్యోగులను బర్తరఫ్ చేసినట్లు నేడిక్కడ ప్రకటించబడింది.

ఉత్తర రైల్వేలో

న్యూఢిల్లీ, మే 8: విదేయులైన కార్మికులను బెదిరిస్తున్నారన్న ఆరోపణ పై ఉత్తర రైల్వేకు చెందిన 60 మంది ఉద్యోగులను గడ మూడు రోజులుగా బర్తరఫ్ చేసినట్లు అధికార ప్రతినిధి ఒకరు నేటి ఉదయం ఇక్కడ ప్రకటించారు.

నేటి ఉదయం 8 గంటల వరకు ఉత్తర మండలంలో రైళ్లు మామూలుగా నడుస్తున్నవని ఆ ప్రతినిధి చెప్పారు.

లెవెల్ క్రాసింగ్‌లు: ఒక హెచ్చరిక

విజయవాడ, మే 8: రైల్వే సమ్మె సందర్భంలో కొన్ని లెవెల్ క్రాసింగ్‌ల వద్ద కాపలా వుండరుకనక, మోటారు వాహనాలవారు, ఇతర బండ్లవారు ఇని దాటేముందు తగినంత జాగ్రత్తగా వుండాలని హెచ్చరిక జరిగింది.

సార్వత్రిక సమ్మెకు కార్మిక నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, మే 8 : సోషలిస్టు నాయకుడు శ్రీ మధులిమాయే, మార్క్సిస్టు నాయకుడు శ్రీ ఏ. రామమూర్తి నేటి ఉదయం శ్రీ ఎస్. ఏ. డాంగేను కలుసుకుని రైల్వే ఉద్యోగుల సమ్మె పరిస్థితి గురించి చర్చించారు.

రైల్వే ఉద్యోగుల చర్యకు పక్షంగా జాతీయ స్థాయిలో సార్వత్రిక సమ్మెను నిర్వహించే అవకాశం గురించి కూడా శ్రీ మధులిమాయే, శ్రీ రామమూర్తి, శ్రీ డాంగేతో మాట్లాడారు.

ఉష్ణోగ్రత

విజయవాడ, మే 8 : విజయవాడలో నేటి అత్యధిక ఉష్ణోగ్రత 104.7 డిగ్రీలు. (ఫారన్‌హిట్).

ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే సమ్మె ప్రభావం లేదు : ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, మే 8 : బుధవారం ఉదయం ఆరు గంటలకు ప్రారంభమైన రైల్వే సమ్మె ప్రభావం ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ మధ్యరైల్వే, దక్షిణ రైల్వే, ఆగ్నేయ రైల్వేలలో అంతగా లేదని నేటిమధ్యాహ్నం వరకు ఇక్కడికి చేరిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

రైల్వేలవారు నడపడానికి నిర్ణయించిన అన్ని ప్యాసింజరు—గూడ్సు రైళ్లు అనుకున్న ప్రకారం నడుస్తున్నవని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు విలేఖరులకు చెప్పారు.

ఆహార ధాన్యాలు, పెట్రోలు, డీసెల్ నూనెల రవాణా నిరాఘాటంగా జరుగుతున్నదని కూడా ఆయన అన్నారు.

దక్షిణ మధ్యరైల్వేలో రైళ్లు నడుస్తున్నవని, నిర్వహణ సిబ్బంది సమ్మె చేస్తున్నప్పటికి అనుకున్న ప్రకారం రైళ్ల నడక సాగుతున్నదని ఈ రైల్వే ప్రతినిధి ఒకరు చెప్పారు. శివారు రైళ్లు అన్నీ సాయుధ కాపలా కింద మామూలుగా నడుపుతున్నారని కూడా వివరించారు.

విశాఖపట్నం

విశాఖపట్నంలో పరిస్థితి ఆదుపులో వుంది. 80 శాతం సిబ్బంది విధినిర్వహణకు హాజరయ్యారు. ఉదయం ఆరు గంటల తరువాత పలానకు, విజయవాడకు ప్యాసింజరు రైలు బండ్లు బయలుదేరాయి. గూడ్సు రైలు బండ్లు కూడా బయలుదేరాయి.

గుంతకల్లు

గుంతకల్లు జంక్షన్‌లో పరిస్థితి మామూలుగా ఉంది. నిన్న తావలసిన దాదర్ ఎక్స్‌ప్రెస్ ఉదయం ఆరు గంటల తరువాత

(మిగతా 6 వ కాలంలో)

ప్రత్యేక బస్సులు

విజయవాడ, మే 8: రైల్వేసమ్మె ప్రయాణికుల రద్దీ రవాణా సంస్థ విజయవాడ ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. హైదరాబాద్, తిరుపతి, విశాఖపట్నాడ తదితర ప్రాంతాలకు ఈ బస్సులు నడుపుతారు.

విజయవాడ, బందరు డిపోల మధ్య ప్రత్యేక బస్సులు నడుపుతారని డిపో మేనేజర్ శ్రీ ఎస్. వెంకటనారాయణ చెప్పారు. మాజీవీడు డిపో నుండి హైదరాబాద్, గుడివాడ డిపోనుండి విశాఖపట్నం హైదరాబాద్‌లకు ప్రత్యేక బస్సులు నడుపుతారు. పది రోజులు ముందుగా ఈ ప్రత్యేక బస్సులకు రిజర్వేషన్ చేసుకోవచ్చు. తగు ప్రయాణికులు ఉంటే అదనంగా బస్సులు నడుపుతారు.

ప్రయాణికులకు ఆర్. టి. సి. సహాయం

హైదరాబాద్, మే 8: రైళ్ల రాకపోకలు ఆగిపోతే ప్రయాణికులకు సహాయపడడానికి గాను ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలలోను రీజనల్ ట్రాన్స్‌పోర్టు అధికారులు రాత్రింబవళ్లు పని చేస్తారని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడిచ్చట చెప్పారు.

విజయవాడ డివిజన్ పరిస్థితి

విజయవాడ, మే 8: విజయవాడ రైల్వే డివిజన్‌లో మొత్తం మీద పరిస్థితి చాలా సంతృప్తికరంగా ఉందని డివిజన్ సూపరింటెండెంట్ శ్రీ టి. వి. శ్రీనివాస్ చెప్పారు. రన్నింగ్ సిబ్బంది, ఇతర సిబ్బంది పని చేయడానికి సిద్ధంగా ఉన్నారు.

ఈ రోజు నడుపవలసిన రైలు బండ్లు ఎలాంటి యిబ్బంది లేకుండా నడుపుతున్నారన్నారు. గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్, హావుర మెయిల్ వచ్చాయి. అవి బయలుదేరి వెళ్లాయి గోలకొండ ఎక్స్‌ప్రెస్ బయలుదేరి వెళ్లింది.

మామూలుగా నూరు గూడ్సు రైళ్లు నడుస్తాయి. అయితే ఈ రోజు 40 గూడ్సు రైలుబండ్లు నడుస్తాయి శ్రీ శ్రీనివాస్ అన్నారు.

ఎక్కువ గూడ్సు బండ్లు, పాసింజర్ రైలు బండ్లు నడుపడానికి తగినంత సిబ్బంది ఉందన్నారు. అయితే మద్రాసులో మరియు యితర గమ్యస్థానాలలోను గల లింకుల వల్ల రోజుకు 11 ఎక్స్‌ప్రెసు, మెయిలు బండ్లు, 18 పాసింజర్ రైలు బండ్లు నడుపుతున్నామన్నారు. నేటి ఉదయం మామిడికాయల స్పెషల్ రైలు బయలుదేరి వెళ్లింది. పరిస్థితి మెరుగుపడే వరకు మామిడికాయల స్పెడల్ రైలు బండ్లు నడపరన్నారు.

డివిజన్ అంతటా అసిస్టెంటు స్టేషను మాస్టరులు, రన్నింగ్ సిబ్బంది ఉన్నారని, విజయవాడ స్టేషన్ బాగానే పని చేస్తున్నదని ఆయన చెప్పారు. పార్సెల్స్ లోకల్ బుకింగ్స్ మాత్రమే చేస్తున్నారు. వాల్తేరు నుండి విజయవాడకు నడిపిన స్పెషల్ రైలు నుండి సరకు తాడేపల్లిలో దింపారు. వాల్తేరునుండి ఆయిల్‌తో ఒక స్పెషల్ రైలు నేడు బయలుదేరుతుంది. టెలికమ్యూనికేషన్‌ల నిర్వహణలో సైనిక టెక్నీషియన్‌లు ప్రశంసనీయమైన కృషి చేస్తున్నారన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా కలెక్టరు పోలీసు సూపరింటెండెంటు మంచి సహకారం యిస్తున్నారని చెప్పారు. ఇతర డివిజనులకు అవసరమైతే రన్నింగ్ సిబ్బందిని యివ్వగల పరిస్థితి కలదన్నారు

విజయవాడలో సమ్మె పరిస్థితి

విజయవాడ, మే 8: రైల్వే సమ్మె ప్రారంభమ

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. తదియ:
1974 వ సం. మే 9 గురువారం
గురు: బహుళ తదియ: వ. 4.48, జ్యేష్ఠ: వ. 2.25. వర్జ్యం: రా. 11.44 మొదల 1.29 వరకు.

1974 వ సం. మే 10 శుక్రవారం
శుక్ర: బ. పంచమి: సా. 6.41, శుభ: రా. 9.21, వర్జ్యం: వ. 3.35 మొదలు 5.21 వరకు. తె. 4.05 మొదలు—

వేలంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ప్రచురణను యొనరించిన
రాయక యుత్సియము తన మనంబునకు దా
నొకటకు వవి పేయకునికి
జిత్తయనము పరమ ధర్మవధముం కెల్లన్
(మహాభారతము)

శ్రీ ఆనందనామ సం. వైశాఖ బ. తదియ
గురువారం

రైల్వే సమ్మె

—:o:—

రైల్వే సిబ్బంది సమ్మెరాకుండా ఆగిపోలేదు. ఇప్పటికి కొన్ని రోజులుగా బళ్లు సరిగా నడవటం లేదు కాని సమ్మె అధికారయుతంగా మొదలుకాదని ఎందరో ఆశించారు. వారి ఆశలు ఫలించలేదు. ఏవిధంగా చూసినా రైల్వే సమ్మెవలన మంచి జరుగదు. అన్ని రకాల కొరతలూ క్రమంగా అధికం అయి తీరుతాయి. సామాన్య ప్రజలు చెప్పలేనన్ని కష్టాలకి గురి అవుతారు. ఇప్పటికి వెలువడుతున్న సమాచారాన్ని బట్టి రైల్వే అధికారులు ముఖ్యులుయిన బళ్ల కదలికను ఆగిపోకుండా చూసుకొనగలుగుతున్నారనిఊహించవచ్చు కొన్ని ప్రాంతాలలో ఉద్యోగులలో అత్యధిక సంఖ్యాకులు హాజరవుతున్నారని కూడా వార్తలు తెలుపుతున్నాయి. కొన్ని రోజులు దాకా సమ్మె ఏరూపం దాలుస్తుందో చెప్పడం కష్టం. కొందరు సమ్మె దారులు తమ విధులని నిర్వహించటానికి సిద్ధంగా ఉన్న ఇతర ఉద్యోగులని భయపెట్టి పనులకి వెళ్లకుండా ఆపివేస్తున్నారని తెలుస్తోంది. హింసా మార్గాన్ని అనుసరించటానికి వెనుదీయనివారు మరి కొన్ని పద్ధతులని అనుసరించికూడా రైలుబళ్లు సక్రమంగా నడవకుండాఆపేందుకు ప్రయత్నిస్తారు. రైలుబళ్లు నడిచి తీరాలనుకున్న అధికారులు ఇటువంటివారి ప్రయత్నాలని దృష్టిలో ఉంచుకొనటం అవసరం. భారతదేశంలోని ఎన్నో సంస్థలలో సామాన్యప్రజల ఆదాయాలకన్న ఎన్నోరెట్లు జీతాలు కలచిన్న ఉద్యోగులు ఉన్నారు. వీరు ప్రయివేటురంగం సంస్థలలోనేకాక ప్రభుత్వరంగం సంస్థలలో కూడా ఉన్నారు. ఈ దేశంలో వ్యత్యాసాలకి కొదువలేదు. అత్యవసరమయిన వస్తువుల ఉత్పత్తి చేస్తున్న సంస్థలలో నష్టాలు ఎక్కువగా రాకుండా ఉండటానికి వాటిలో తయారయిన వాటి వెలలని పెంచటానికి ప్రభుత్వం వెనుదియ్యడంలేదు.ఇటువంటి సందర్భాలలో పనిచేసేవారికి మాత్రం ఇతరులకి విధిగా ఇస్తున్న ఒకరకం వేతనం ఎందుకు ఇవ్వరాదో అధికారంలో ఉన్నవారు సహేతుకంగా విడమరచి చెప్పాలి. అసలు ఈ విషయం గురించి కొంత పునరాలోచన అవసరం అనిపిస్తుంది.

రాష్ట్రపతి ఎన్నిక సమస్యపై 27నుంచిసుప్రీంకోర్టువిచారణ

న్యూఢిల్లీ, మే 8: భారత రాష్ట్రపతి ఎన్నిక సమస్యపై సలహా ఇవ్వవలసింది. రాష్ట్రపతి చేసిన సూచనపై, ఈ అంశంమీద మే 27 నుంచి విచారణ ప్రారంభించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది.

భారత అటార్నీ జనరల్ లోక్‌సభ సభాపతి రాజ్యసభ అధ్యక్షుడు రాష్ట్రాల శాసన సభల సభావతులను, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అన్నిరాష్ట్రాల అడ్వొకేట్ జనరల్‌కు నోటీసులు పంపాలని ఆరుగురు న్యాయమూర్తులతో కూడిన సుప్రీంకోర్టు స్పెషల్ బెంచ్ చేసింది.

ఒక రాష్ట్రశాసన సభరద్దు అయివున్నప్పుడు, రాష్ట్రపతి ఎన్నిక జరపడంప్రకారమా అన్న విషయం మీద సుప్రీం కోర్టు సలహా కోరడం జరిగింది. గుజరాతి శాసనసభ రద్దు అయివున్నందున, మొదటిసారిగా ఈ సమస్య ఏర్పడింది.

రాజ్యాంగం 143 (1) అతీకరణంక్రింద రాష్ట్రపతి ప్రస్తావించిన అంశంపై విచారణకు ఆయా పక్షాలు మే 20 వ తేదీలోగా తమ వాదాలు సంబంధించిన ప్రకటనలు దాఖలు చేయాలని సుప్రీంకోర్టు బెంచునూదించింది."

జూన్ 5 నాటికి విచారణ పూర్తి కావాలని ప్రధాన న్యాయమూర్తి నిర్ణయించారు. ఈకేసు విచారణకు జరిపేందుకు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక రాజ్యాంగ ధర్మాసనంలో ఎంతమంది న్యాయమూర్తులు వుండేది ఇంకా తెలియలేదు.

సుప్రీంకోర్టు తన వేసవి సెలవుల్లోకొంత భాగంవదులుకొని, ప్రత్యేకంగా ఈ కేసు విచారణ జరుపుతుంది.

ఈ విషయంపై నిర్ణయం త్వరగాతీసుకోవాలని, మే 20 నుంచి విచారణ ప్రారంభించాలన్న అటార్నీ జనరల్ శ్రీ నిరేన్ కోర్కెను సుప్రీంకోర్టు తిరస్కరించింది.

—:o:—

ప్రస్తుత ఆర్థికస్థితి: ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని హితవు

హైదరాబాదు, మే 8: ప్రస్తుత ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించేందుకు, రాజకీయ ప్రయోజనాలు లాంటి ప్రలోభాలు ఒకవేపే ఆందోళనలను ఎదుర్కొనేందుకు భారీత్యాగం ప్రజలను సమీకరించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ నీలమాదాసు వెంకటనారాయణ నేడు ఇక్కడ చెప్పారు.

సంఘ వ్యతిరేక కార్యకలాపాలను ఇనుమడింపజేసేందుకు వంచనల దుబారాను రోధించి, ఉన్నదాని లభించే మిగులులు లాభసాటి అయిన రంగాలలో పెట్టుబడి పెట్టవలసికూడా ఆయన పత్రికా విలేకరులు గోష్ఠిలో జారీచేసిన ఒక ప్రకటనలో పూరించారు.

రైల్వేసమ్మెలో తంతి-తపాలా సిబ్బంది చేరదట

న్యూఢిల్లీ, మే 8: శ్రీ రఘువీర్‌సింగ్, నేషనల్ పి. అండ్. టి. ఉద్యోగుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు నేడు ఒక ప్రకటనచేస్తూ తంతితపాలాలకు సంబంధించిన రెండు సిబ్బంది సమాఖ్యలలోను ఏ ఒక్కటీ కూడా రైల్వే సమ్మెకు మద్దతుగా ఏ రకమైన ఆందోళన అయినా సాగించాలన్న ప్రతిపాదనను గురించి ఆలోచించడం లేదన్నారు. ఇలాంటి ఆందోళనను గురించి ఎన్నిన కొన్ని ప్రకటనలు వస్తూనే వున్నారు. తమ ఉభయ సంఘాలు రైల్వే సమ్మెలో చేరరాదని నిర్ణయించుకున్నవన్నారు. పోతే ఎర్ర బ్యాడ్జీలు ధరించి, నిబంధనల ప్రకారం పని చేయడం వంటి ఆందోళనలు కొనసాగించే ప్రతిపాదన ఏదీ లేదని కూడా స్పష్టం చేశారు.

శాకతైలాల కొరత కృత్రిమం

లబ్బా, మే 8: దేశంలో శాక తైలాల కొరత కృత్రిమంగా ఏర్పరచబడినదని, చేరు తున్నదన్న కొరత లేదని, శాకతైలాల మిల్లులు తగినంతగా ఉత్పత్తి చేయడం లేదని కేంద్ర వ్యవసాయ శాఖలో మంత్రి శ్రీ బి. పి. మౌర్య ఇక్కడ చెప్పారు. మిల్లుల ఉత్పాదక శక్తి 11.76 లక్షల టన్నులు కాగా, దేశం అవసరాలు 6.25 టన్నులు మాత్రమేనని, కాని 4.25 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి జరుగుతున్నదని ఆయన వివరించారు.

శాక తైలాల మిల్లుల ఉత్పాదక శక్తిని ఇప్పుడు జరుగుతున్న ఉత్పత్తి మేరకు పరిమితం చేసి, కొత్త మిల్లులు నెలకొల్పడానికి ప్రభుత్వం లైసెన్సులు ఇవ్వగలదని కూడా ఆయన స్పష్టం చేశారు.

—:o:—

భీమవరంలో సమ్మె వైఫల్యం

భీమవరం, మే 8: ఈ రోజు భీమవరం టౌన్ స్టేషన్‌లోని సిబ్బంది అంతానికి లోకి హాజరయ్యారు. కాని భీమవరం జంక్షన్ స్టేషన్‌లో ఎలక్ట్రిక్ డిపార్టుమెంటులో 20 మందికి 15 మంది, ఇంజనీరింగ్ సెక్షన్‌లో 40 శాతం పనికి హాజరు కాలేదు. స్టేషన్ నిర్మానుష్యముగా వుంది. (స్వ.వి.)

రాజమండ్రిలో అరెస్టులు

రాజమండ్రి, మే 8: రైల్వేవనివారు బి. నాగేశ్వరరావు, ఎం. అప్పారావు, ఎల్. లింగయ్య, పి. పైడితల్లి, పి. సూర్యారావు, టి. నాగేశ్వరరావులను రక్షణ నిబంధనల కింద నేడు నిర్బంధించారు. మరొక వ్యక్తి పరారీలో ఉన్నట్టు తెలుస్తున్నది. పి. అయ్యన్న, మైకేల్ మోనాసిస్‌లను గతరాత్రి అరెస్టు చేశారు.

ట్రయిన్ ట్రాఫిక్ 238 లో 224 మంది, ట్రయిన్ ఎక్జామినర్స్ 113 మందిలో 88 మంది, లోకోరన్నింగ్ సిబ్బంది 518 లో 446 మంది, లోకో మెకానికల్ సిబ్బంది 848 లో 441 మంది హాజరయినారని అధికారవర్గాల ద్వారా తెలుస్తున్నది. (స్వ.వి)

—:o:—

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు

హైదరాబాద్, మే 8: ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మే 11న బయ్యన్నగూడెం వెడతారు. మరు రోజు తుమ్మలపల్లి, కొర్లగూడెం, బయ్యనగూడెం, కృష్ణాపురం వెడతారు. 13న జగ్గవరం చూచుకుని రాజధానికి తిరిగి వస్తారు.

భోపాల్ వద్ద బస్‌డిపో దగ్ధం

భోపాల్, మే 8: నేటి ఉదయం భోపాల్ సివార్లలోని భాదాభాదా వద్ద గల మధ్యప్రదేశ్ ఆర్. టి. సి. కి చెందిన సిటీబస్ డిపో, డివిజనల్ వర్క్‌షాపులో పెద్దఎత్తున అగ్నిప్రమాదం సంభవించి, భవనాలు, ఫర్నిచరు స్టోర్లు, ట్యూబులు చాలా భాగం నష్టమయినాయి. ఇక్కడ సిబ్బందినమ్మెలోవున్నారు. సమ్మెలో ఉన్న సిబ్బంది విధ్వంసానికి ఈ అగ్ని ప్రమాదం సంభవించి ఉండవచ్చునని అనుమానిస్తున్నారు.

అగ్నిమాపక దళాలు అయిదు గంటలసేపు పోరాడి మంటలను అదుపులోకి తెచ్చినవి.

తాడేపల్లిగూడెంలో అరెస్టులు

తాడేపల్లిగూడెం, మే 8: ఆంధ్రపౌర సభ్యులు 10 మందిని 101 నిబంధన కింద సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ అబ్దుల్ వకూర్ అరెస్టు చేశారు. లోకో రైల్వే పి. బి. క్వార్టర్స్ శ్రీ వి. మనోహరన్‌ను, చేబ్రోలు స్టేషన్‌హౌస్‌ను నిర్బంధింలోకి తీసుకున్నారు. రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారు. (స్వ.వి)

డిగోగార్సియా దీవుల అదనపు సిదుల కేటాయింపు లేదు: స్థితి

వాషింగ్టన్, మే 8: అమెరికా సెనేట్ ఆమోదం పొందిన 1974 ఆమబంధక్షణ బడ్జెట్‌లో హిందూ మహాసముద్రంలోని డిగోగార్సియా దీవిలో నౌకా సదుపాయాలు మెరుగు పరచడానికి సైన్యాధికారులు కోరిన 29 మిలియన్ డాలర్ల పద్దు లేదని ఇప్పుడు తెలియ వచ్చింది.

ఆర్. ఎం. ఎస్. సమ్మె చేయదు

విజయవాడ, మే 8: అఖిలభారత ఆర్. ఎం. ఎస్. ఎంప్లాయీస్ యూనియన్(మెయిల్ గార్డులు— నాన్గజ తరగతి) ఆంధ్ర సర్కిల్ కార్యదర్శి శ్రీ ఆర్. ఎం. ఎస్. రెడ్డి ఒక ప్రకటన చేస్తూ ఈ నెల 10 నుంచి ఉద్దేశించే కేంద్రఉద్యోగుల నిరవధిక సమ్మెలో చేరరాదని తమ యూనియన్ నిర్ణయించినట్లు తెలియజేశారు. తమ సభ్యులుమామూలుగా విధులకు హాజరు కావాలని కోరారు.

విజయవాడ రైల్వే సమన్వయ సంఘర్ష సమితి వారు ఒక ప్రకటన చేస్తూ ఈ రోజు సమ్మెలో 95 శాతం పాల్గొన్నారని ముఖ్యంగా స్టేషన్‌మాస్టర్లు, లోకోరన్నింగ్ షెడ్ స్టాఫ్ ఆఫీసు గుమస్తాలు తదితర సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారని తెలియజేశారు.

11 ఏళ్ల తర్వాత బట్వాడాఅయినఉత్తరం

జోహాన్స్‌బర్గ్, మే 8: దక్షిణాఫ్రికాలోని శ్రీ ఇస్మాయిల్‌మూలా అనే ఒక భారతీయుడు 1962 డిసెంబర్‌లో శ్రీ విల్లీబ్రాంట్ తనకు వ్రాసిన లేఖ తొమ్మిది రోజుక్రితం తనకు అందజేయబడిందని చెప్పారు.

శ్రీ విల్లీబ్రాంట్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ తాను వ్రాసిన లేఖకు ఆది సూచకమని శ్రీ ఇస్మాయిల్‌మూలా జోహాన్స్‌బర్గ్ 'సండే టైమ్స్' కు చెప్పాడు.

ప్రపంచ ప్రముఖులకు ఈ విధంగా ఉత్తరాలు వ్రాయడం తనకొక నూదా అని, అలాగే బ్రాంట్‌కు లేఖ వ్రాశానని, కానిదేల్ల క్రితమే తాను ఈ పద్ధతి మానుకున్నానని ఆయన చెప్పాడు.

—:o:—

ఈశాన్య ప్రాంతంలో విదేశీ గూఢచారి చర్యలు: రాజ్యసభలో ఆందోళన

న్యూఢిల్లీ, మే 8: ఈశాన్య ప్రాంతంలో విదేశీదూతావారుల కార్యకలాపాల పట్ల విన్న రాజ్యసభలో వివిధ వర్గాలకు చెందిన సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

ఆ ప్రాంతం భద్రతా విషయంలో ప్రభుత్వం పూర్తిగా అప్రమత్తతలో ఉన్నదని దేశీయాంగశాఖ సహాయమంత్రి శ్రీ మీర్దా హామీ ఇచ్చారు.

ఇటీవల చేపాలలు సరిహద్దులో జపాన్‌కు చెందిన రెండు వైర్‌లెస్ ట్రాన్స్‌మీటర్లు కనుగొనబడినట్లు వచ్చిన వార్తలపై విన్న రాజ్యసభలో హాయిదా తీర్మానం ప్రవేశపెట్టబడింది.

ఈ వైర్‌లెస్ సెట్లను నిపుణులు పరిశీలించారని, వాటిలో ఒకటి పనిచేయడంలేదని రెండవది స్వల్పమైనదని ట్రాన్స్‌మిషన్‌కు పనికివచ్చే శక్తి కలదని కనుగొనబడిందని పీటీఐ దర్యాప్తు జరుగుతోందని మంత్రి చెప్పారు.

సి. పి. ఐ. కార్యకలాపాలపై సి. పి. ఐ. కాంగ్రెస్ సభ్యులు దాడిచేయగా, రమన్ కె. బి. బి.లో కూడా ఈ ప్రాంతంలో కార్యకలాపాలలో సంబంధం ఉన్నట్టు జనసంఘం సభ్యుడు ఆరోపించారు.

నలుగురు సభ్యులు ఈ సందర్భంగా కలకత్తాలోని అమెరికన్ కాన్సులేట్ జనరల్ సీటర్‌బర్గ్ పేరును ప్రస్తావిస్తూ, అవిశ్వసనీయవ్యక్తిగా ఎందుకు ప్రకటించరాదని అడిగారు.

కాని శ్రీ మీర్దా దీనికి నిర్దిష్టంగా సమాధానమివ్వలేదు. సరిహద్దులో కార్యకలాపాల విషయంలో భారతప్రభుత్వం బర్మా, బంగ్లాదేశ్‌లతో సంప్రదిస్తోందని, విదేశీ ఏజంట్లు పొరబడకుండా అదుపు చేయడంలో వారు సహకరిస్తున్నారని ఆయన అన్నారు.

—:o:—

సిగరెట్ కాలిస్తే చస్తారా?

సిడ్నీ, మే 8: రాస్ ఎడ్వర్ అనే 14 సంవత్సరాల ఎదుగు లేని కుర్రవాడు, గ్యాస్ బయటికి వస్తున్న మాన్‌హోల్‌పైన సిగరెట్ వెలిగించుకోగా ప్రేలుడు సంభవించి గాలిలోకి యింతెత్తు ఎగిరి కింద పడ్డాడు.

ఆ కుర్రవాడి జుట్టు, కనుబొమలు కాలిపోయాయి.

ఇదంతా విని నాన్న అమ్మ అన్నారు గదా: "సిగరెట్ కాలిస్తే చస్తావురా అన్నాను. విన్నాడు కాదు" అని

సుందరకాండ

—యామిజాల పద్మనాభస్వామి

58 వ సర్గ

మంత్రి పుత్రాన్ హతాన్ శ్రుత్వా
సమరే లఘు విక్రమాన్
పంచ సేనాగ్రగాన్ శూరాన్
ప్రేషయామాస రావణః 123

మహాబలులనిపించుకున్న మంత్రుల కొడుకులు నామందు దుర్బలులై ప్రాణాలు పోగొట్టుకోడం విని రావణుడు మరో శూరులని చెరుపొందిన వారిని బుగుగున్ని నామీదికి పంపాడు. వాళ్ళనేనాశ పడుతుంటే!

రావణం సూ సైన్యాన్ప్రేషయామాస రాక్షసాన్
వాళ్ళని గవ్వలాడించినట్టు కొంతసేపు చంపి పారవేశాను.

తతః పున ర్హనుమతః
పుత్రమక్షం మహాబలమ్ 124
బహుభి ర్రాక్షసై ర్వీరం
ప్రేషయామాస రావణః

అప్పటికి రావణుడికి బుద్ధి రాలేదు. సేనాధిపతులు వర్ధరన్న చావు వార్తనిలనక ఘోర రాక్షసులతో ఒకణ్ణి పంపాడు.

తతః పునః సంగోటి పుత్రం
కుమారం రణపండితమ్ 125
సహసా ఖం సముత్క్రాంతం
పాదయోశ్చ గృహీతవాన్
చక్రామేనం శతగుణం
గ్రామయిత్వా వ్యవేషయత్126

పాదాన్నుడు రాదువాడు. నన్నుదూసి చప్పుడు ఉన్నరాని కెగిరాడు. నేనువాని కంటె ఇంకా నీది కెగిరాను. వాడూ ఎగిరాడు. అక్కడనుంచి బాణ ప్రయోగం చేయడం ప్రారంభించాడు. యుద్ధంలో అతి తేలికవాడని చెప్పుకున్న కాని వాణ్ణి చూస్తే జాలి వేసేది. రాక్షసుడే అయినా పద్మదళాల మంటి కళ్ళు, విశాలమైన నొసటా, మిసిమిసలాడే మేనూ..అందంగా ఉన్నాడు. కాని ఏమి చెయ్యను. నేనుకనికరించి వదిలితే వాడు వదిలేట్టు లేదు. ఎంటబడి దాగదుమూత యుద్ధాన్ను. చిట్టచివర నేనే పాదాలు రెండూ బిగువుగా అంటుకుపడుగాను. గిరగిర తిప్పి లాగం మీంచి కింద పడవేశాను. ఎక్కడి కిక్కడ అక్కడ పూడి ముద్దయి పచ్చి పూరుకున్నాడు పాపం!

(సశేషం)

రాజధానిలో సంజీవయ్య వర్ధంతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8: కాంగ్రెస్ పూర్వ అధ్యక్షుడు శ్రీ దామోదరం సంజీవయ్య ద్వితీయ వర్ధంతి సందర్భాన హుస్సేన్‌సాగర్ చెంతనున్న ప్రక్కన పున్న శ్మశానంలో విన్న ఉదయం వారి ఆత్మ శాంతికి భగవద్గీత, ఖురాన్, బైబిల్ నుంచి కొన్ని ఘట్టాలు చదవబడినవి. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నీలమాదాసు వెంకటనారాయణ, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రభృతులు హాజరైనారు. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ అధ్యక్షులుగా, ముఖ్యమంత్రిగా శ్రీ సంజీవయ్య చేసిన దేశ సేవను గూర్చి మాట్లాడారు. విన్న యంత్రం గాంధీ భవన్‌లో ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో శ్రీ సంజీవయ్య సంస్మరణ సభలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రభృతులు మాట్లాడతారు.

—:o:—

తిరుపతిలో పరిశ్రమల అభివృద్ధి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, మే 8: కేంద్రప్రభుత్వం పరిశ్రమలు అభివృద్ధి నిమిత్తం తిరుపతిని ఆంధ్రప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాలలో ఒకటిగా ప్రకటించింది.

హైదరాబాద్‌లోని లఘు పరిశ్రమల సర్వీసు కేంద్రానికి చెందిన అధికారులబృందం తిరుపతిలో పరిశ్రమల స్థాపనాపకాశాలను సర్వే జరిపి, 27 పరిశ్రమలకు సాధ్యాసాధ్య నివేదికలు తయారు చేశారు.

ఈ ప్రాంతంలో పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు పరిశ్రమల శాఖ డైరెక్టర్, హైదరాబాద్‌లోని లఘుపరిశ్రమల సేవా సంస్థ డైరెక్టర్ మే 14, 15 తేదీలలో తిరుపతిలో ప్రచారం నిర్వహిస్తారు. చిత్తూరు జిల్లా కలెక్టర్ కూడా వారికి తోడ్పడతారు. మే 14 వ పరిశ్రమల మంత్రి ఈ ఉద్యమానికి పురంధోల్పం చేస్తారు.

—:o:—

రైల్వే సమ్మె

(పేరాలు 1 వ పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్, పూరి—మద్రాసు మెయిల్, బొంబాయి— సికింద్రాబాద్, మద్రాసు—ఢిల్లీ, బొంబాయి—మద్రాసు, విజయవాడ—సికింద్రాబాద్ గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లు, తిరుపతి— విజయవాడ ఎక్స్‌ప్రెస్, వాల్తేరు—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ బెంగుళూరు, కాచిగూడా—మన్మాడ్ అజంతా, మిరాజ్— బెంగుళూరు, హుబ్లీ—గుంటూరు ఎక్స్‌ప్రెస్ ప్యాసింజరు రైలు బండ్లు నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే ప్రకటన తెలియజేస్తోంది.

ఆహార ధాన్యాలు, పెట్రోలు, బొగ్గు, ఎరువులు ముఖ్యమైన ముఖ్యమైన వస్తువులు రవాణా యథాప్రకారం జరుగుతోందని అన్ని రకాల పోలీసు బందోబస్తు అవసరమైన చోట్ల ఏర్పాటు చేశారని ఆ ప్రకటన చెప్పుతున్నది.

దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్‌లో కొందరు కార్యవర్గ సభ్యులు రాజినామా యిచ్చి సమ్మెలో సంబంధం లేదని ప్రకటించారు. మచిలీపట్నం శాఖ అధ్యక్షుడు శ్రీ టి. అచ్చి మనారాయణ, భద్రాచలం శాఖ కార్యదర్శి శ్రీ ఎస్.సదాశివరావు లాలకూడా లోకో షెడ్ శాఖ అధ్యక్షుడు శ్రీ టి. రాజశర్మం ఉన్నారు. ఇండియన్ రైల్వేస్ టెక్నికల్ సూపర్వైజర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకట్రావు, కార్యదర్శి శ్రీ పి. జి. కె. మూర్తి సమ్మెలో తమకు సంబంధం లేదని ప్రకటించారు.

నేటి సమ్మెకు నాందిగా విన్నవే రైల్వే నిలయంలో సిబ్బంది కార్యాలయం నుండి బయటకు వచ్చారు. ఒక చోట చేతి చప్పట్లు కొట్టారు. ప్రముఖులు చేరుకోలేదు. సైరన్ గంటలు మ్రోయించారు. ప్రశాంతంగా వెళ్లి పోయారు.

సమ్మె వల్ల రైలు బండ్లు తిరుగడని చోట్ల ప్రయివేటు బస్సులు నేలుదాలా సర్కిట్లు యివ్వాలని బస్సు కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం విన్న ఆదేశం యిచ్చింది. అన్ని రకాల పోలీసు సిబ్బందికి పనిచేయ మంచి సరకు నిలువులయిన సిబ్బంది లక్షణం ఏర్పాటు చేశారు. రైలు బండ్లు నడపడానికి సిద్ధం కాని డ్రయివరులను నిర్బంధంగా తీసుకోవలసిందని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది విషయం పరిస్థితిపై ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండమని సికింద్రాబాద్‌లోని సైనిక దళాలకు హెచ్చరిక చేశారు. రైతులు బస్సులకు కూడా పోలీసు రక్షణ ఉంటుంది.

నేటి నుండి 15 గూడ్సు రైళ్లు, లక్ష పాసింజరు రైలు బండ్లు నడుపుతున్నారు. సెలవులో ఉన్న 80 మంది ఉద్యోగులు సెలవు రద్దు చేసుకుని పనిలో చేరారు.

దక్షిణమధ్య రైల్వేలో పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

ఎక్స్‌ప్రెస్, పూరి—మద్రాసు మెయిల్, బొంబాయి— సికింద్రాబాద్, మద్రాసు—ఢిల్లీ, బొంబాయి—మద్రాసు, విజయవాడ—సికింద్రాబాద్ గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లు, తిరుపతి— విజయవాడ ఎక్స్‌ప్రెస్, వాల్తేరు—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్ బెంగుళూరు, కాచిగూడా—మన్మాడ్ అజంతా, మిరాజ్— బెంగుళూరు, హుబ్లీ—గుంటూరు ఎక్స్‌ప్రెస్ ప్యాసింజరు రైలు బండ్లు నడుస్తాయని దక్షిణ మధ్య రైల్వే ప్రకటన తెలియజేస్తోంది.

ఆహార ధాన్యాలు, పెట్రోలు, బొగ్గు, ఎరువులు ముఖ్యమైన ముఖ్యమైన వస్తువులు రవాణా యథాప్రకారం జరుగుతోందని అన్ని రకాల పోలీసు బందోబస్తు అవసరమైన చోట్ల ఏర్పాటు చేశారని ఆ ప్రకటన చెప్పుతున్నది.

దక్షిణమధ్య రైల్వే మజ్దూర్ యూనియన్‌లో కొందరు కార్యవర్గ సభ్యులు రాజినామా యిచ్చి సమ్మెలో సంబంధం లేదని ప్రకటించారు. మచిలీపట్నం శాఖ అధ్యక్షుడు శ్రీ టి. అచ్చి మనారాయణ, భద్రాచలం శాఖ కార్యదర్శి శ్రీ ఎస్.సదాశివరావు లాలకూడా లోకో షెడ్ శాఖ అధ్యక్షుడు శ్రీ టి. రాజశర్మం ఉన్నారు. ఇండియన్ రైల్వేస్ టెక్నికల్ సూపర్వైజర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకట్రావు, కార్యదర్శి శ్రీ పి. జి. కె. మూర్తి సమ్మెలో తమకు సంబంధం లేదని ప్రకటించారు.

నేటి సమ్మెకు నాందిగా విన్నవే రైల్వే నిలయంలో సిబ్బంది కార్యాలయం నుండి బయటకు వచ్చారు. ఒక చోట చేతి చప్పట్లు కొట్టారు. ప్రముఖులు చేరుకోలేదు. సైరన్ గంటలు మ్రోయించారు. ప్రశాంతంగా వెళ్లి పోయారు.

సమ్మె వల్ల రైలు బండ్లు తిరుగడని చోట్ల ప్రయివేటు బస్సులు నేలుదాలా సర్కిట్లు యివ్వాలని బస్సు కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం విన్న ఆదేశం యిచ్చింది. అన్ని రకాల పోలీసు సిబ్బందికి పనిచేయ మంచి సరకు నిలువులయిన సిబ్బంది లక్షణం ఏర్పాటు చేశారు. రైలు బండ్లు నడపడానికి సిద్ధం కాని డ్రయివరులను నిర్బంధంగా తీసుకోవలసిందని ప్రభుత్వం ఉత్తర్వు చేసింది విషయం పరిస్థితిపై ఎదుర్కొనడానికి సిద్ధంగా ఉండమని సికింద్రాబాద్‌లోని సైనిక దళాలకు హెచ్చరిక చేశారు. రైతులు బస్సులకు కూడా పోలీసు రక్షణ ఉంటుంది.

నేటి నుండి 15 గూడ్సు రైళ్లు, లక్ష పాసింజరు రైలు బండ్లు నడుపుతున్నారు. సెలవులో ఉన్న 80 మంది ఉద్యోగులు సెలవు రద్దు చేసుకుని పనిలో చేరారు.

హరిజనుల ఆర్థికాభివృద్ధి: సభాపతి ధిల్లాన్ అసంతృప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 8: ప్రజల "సాంఘిక అంతరాత్మ" జాగృతం అవుతేనే హరిజనులను తరతరల బానిస పర్యాల వారిని సాంఘికంగాను ఆర్థికంగాను ఉద్ధరించే అవకాశం ఉంటుందని లోక్‌సభ సభాపతి శ్రీ జి. ఎస్. ధిల్లాన్ విన్న రాత్రి ఇక్కడ దామోదరం సంజీవయ్య ద్వితీయ స్మారకోపన్యాసం చేస్తూ అన్నారు.

హరిజనులు విద్యా రంగంలో కొంత ప్రగతిని సాధించినప్పటికీ, ఆర్థిక రంగంలో ఈ పర్యాల వారిఉద్ధరణకు ప్రభుత్వం జరిపిన కృషి స్వాతంత్ర్యం వచ్చిన 24 సంవత్సరాల అనంతరం కూడా అంత సంతృప్తికరంగా లేదని శ్రీ ధిల్లాన్ తెల్పారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో హరిజనులపై జరుగుతున్న అత్యాచారాలు సద్భావితో ఆలోచించే వారందరికి ఆందోళన, ఎగ్రత కలిగించగలవని చెప్పారు.

సభకు హాజరైన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రసంగిస్తూ శ్రీ సంజీవయ్య బుద్ధి ప్రదర్శన, దీక్షాభావం, చిత్తశుద్ధి ఏ దేశంలోనైనా, ఎవ్వరిలోనైనా అయినను నాయకుణ్ణిగా తయారు చేయ గలవని అన్నారు. అలాంటి నాయకుడు అభిమానం అధ్యక్షుడుగా ఎన్నుకునే భాగ్యం కాంగ్రెసు పార్టీకి లభించిందనీ ఆమె తెల్పారు.

సభకు అధ్యక్షత వహించిన కాంగ్రెసు అధ్యక్షుడు డా. శంకర్‌దయాళ్‌శర్మ ప్రసంగిస్తూ, శ్రీ సంజీవయ్య రాజనీతిజ్ఞుడనీ, ఆయన మృదుస్వభావం కలవాడైనా అవసరం వచ్చినప్పుడు కొండంతటి స్థిరంగా నిలువగలిగే వాడనీ అన్నారు.

శ్రీ సంజీవయ్య విశాల భావాలు కల వ్యక్తి అన్న సంగతి అందరికీ తెలిసిందేనని, దేశాన్ని ఎదుర్కొంటున్న సాంఘిక ఆర్థిక సమస్యలను ఆయన క్షుణ్ణంగా అవగాహన చేసుకున్నవారని శ్రీ ధిల్లాన్ అన్నారు. హరిజనులను సమాజములో ఆంతర్భాగం చేసే మార్గాలను రూపొందించనీ భూస్వామ్య సంస్కరణ.ను వెంటనే అమలు జరపడం వల్ల ఈ లక్ష్యం నెరవేరగలదనీ కూడా తెల్పారు.

అంతకు ముందు సంజీవయ్య స్మారకోపన్యాసక సంఘం అధ్యక్షుడు శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య, సభాపతికి తదితరులకు స్వాగతం చెబుతూ, దేశంలో హరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పై తమ సంఘం ఒక జాతీయ చర్చ చేపడుతుందని ప్రకటించగలదన్నారు.

రాజ్యసభ సభ్యుడు శ్రీ కోట పున్నయ్య వందన సమర్పణ చేశారు.

శ్రీ సంజీవయ్య ద్వితీయ వర్ధంతి సందర్భంగా ఏర్పాటైన ఈ కార్యక్రమానికి అఖిలభారత కాంగ్రెసు సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీమతి చంద్రశేఖర్, కేంద్ర ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి, రాష్

ప్రకటన

రామగుండం (ఆర్.ఎస్.—ఎస్.సి.రైల్వే)కు 17 కిలోమీటర్ల దూరములో గోదావరి ఖని వద్ద నిర్మించనున్న ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రామగుండం డివిజనుచే స్థాపించబడే ప్రాజెక్టుకు లైట్/మాడియమ్, ఫ్రాబికేషన్ మరియు స్ట్రక్చరల్స్, ఎక్విప్‌మెంట్స్ ఎరక్షన్ పనులకు సంస్థలతో రేటు కాంట్రాక్టును ఏర్పరచుకొనుటకు ఉద్దేశింపబడినది.

ఆసక్తి గల పార్టీలు తమ వద్దగలయంత్ర పరికరముల వివరములు, లోగడ నెలకొల్పిన యంత్రములు వివరములు, అనుభవము వగైరా సమాచారముతో కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్, ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, రామగుండం డివిజన్ పోస్ట్, గోదావరిఖని—505209, కరీంనగర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారికి 20 మే 1974 తేదిలోపు దరఖాస్తులుపంపవచ్చును.

కె. పి. తివారి,
కన్‌స్ట్రక్షన్ సూపరింటెండెంట్.

ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీస్ డిపార్ట్‌మెంటు

స్టేషన్ ఆఫీసర్ల శేణిగల ఖాళీలకు తాత్కాలిక పద్ధతిపై నియామకము విషయమై దరఖాస్తులు కోరబడుచున్నవి:

ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీసు నందు తాత్కాలిక నియామక పద్ధతిమీద స్టేషన్ ఆఫీసర్లుగా నియమింపబడుటకు గాను తగిన అర్హతలుగల అభ్యర్థుల నుండి ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజీల ద్వారా దరఖాస్తులు కోరబడుచున్నవి.

2. ఈ ఉద్యోగ నియామకమునకు సంబంధించిన షరతులు, అవసరమైన అర్హతలు మరియు కావలసిన యితర వివరములు, పొందగోరువారు వారిని ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజీల నుండియు మరియు ఈ ఆఫీసు నుండియు పొందవచ్చును.

3. దరఖాస్తు ఫారములను మరియు కావలసిన అదన వివరములను డిస్ట్రిక్టు ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజీల నుండియు యీ ఆఫీసునుండియు మరియు రీజనల్ ఫైర్‌ఆఫీసర్ల ఆఫీసుల నుండియు, డివిజనల్ ఫైర్ ఆఫీసర్ల నుండియు తగినంత పోస్టేజి మరియు స్వంత అడ్రసుగల కవరు జతపర్చిన అభ్యర్థన ద్వారా పొందవచ్చును. పై విధముగా స్వంత అడ్రసు వ్రాసి మరియు తగిన స్టాంపులు అంటించియు వున్న కవరు జతపర్చి పంపని అభ్యర్థన యెంత మాత్రము గమనింపబడదు.

4. దరఖాస్తులు నిర్ణీత ఫారములో, ఆయా ఎంప్లాయిమెంటు ఎక్సుచేంజీలకు తేది 7—6—1974 నాడు లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. సదరు గడువుతేదీ దాటిన తరువాత దొరలిన దరఖాస్తులు గమనింపబడవు.

5. ఈ ఉద్యోగములకు ఈక్రింద వివరింపబడిన అర్హతలు నిర్ణయింపబడినవి:

ఎత్తు: 5'—6" తక్కువ వుండరాదు. (168 సెం. మీ. లు పాదరక్షలు లేని కాళ్లతో).

ఛాతీ: కనీసము 34" పూర్తి గాలి పీల్చి వప్పుడు వుంటూ, నిష్క్రమణ 31" లకు (5 సెం.మీ. లకు) తక్కువ గాకుండ వుండవలెను.

వయస్సు: ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్ సర్వీస్ నుండి మార్చబడినవారు లేక ఆంధ్రప్రదేశ్ జుడిషియల్ మినిస్టీరియల్ సర్వీసు నుండి మార్చబడినవారు అభ్యర్థి 20 సంవత్సరాలు నిండి వుండినవారు గాను మరియు 30 యేండ్లు నిండి వుండనివారు గాను వుండవలెను. లేకున్నయెడల 28 యేండ్లు నిండినవారుగా వుండవలెను.

గమనిక: పైన తెలుపబడిన వయోపరిమితి హద్దు, షెడ్యూల్డు కులములు, షెడ్యూల్డు తెగలు, మరియు వెనుకబడిన తరగతులకు లేక ఏజెన్సీ ప్రాంతములోని ఆదిమ వాసులకు 5 యేండ్ల వరకు హెచ్చింపబడును.

విద్యార్హతలు:

అభ్యర్థి బి. సి., లేక బి. ఎస్‌సి. లేక బి. కామ్. లేక బి. ఇ., యీ రాష్ట్రములోని గుర్తింపబడి యూనివర్శిటీనుండి గాని లేక యూనివర్శిటీ (గ్రాంటు) కమిషన్‌చే గుర్తింపబడిన యే ఇన్‌స్టిట్యూట్ నుండిగాని పొందియుండవలెను. లేక నాగపూరు, నేషనల్ ఫైర్ సర్వీస్ కాలేజి నుండి డిప్లొమా, లేక ఫైర్ ఇంజనీరింగు నందు (గ్రాడ్యుయేటు పట్టం) పొందియుండవలెను. లేక అభ్యర్థి షెడ్యూల్డు కులము లేక షెడ్యూల్డు తెగకు చెందిన వారైనయెడల అట్టి అభ్యర్థి రాష్ట్రమునందలి యే యూనివర్శిటీ నుండియైనా పి. యు. సి. పరీక్ష అయి వుండవలెను. లేక యూనివర్శిటీ (గ్రాంటు) కమిషనుచే గుర్తింపబడిన ఇండియన్ యూనియన్‌లోని యే యూనివర్శిటీ నుండిగాని లేక ఇన్‌స్టిట్యూషన్ నుండి గాని యిందుకు సమానమైన పరీక్ష యందు ఉత్తీర్ణుడై యుండవలెను.

జీతమునకు: రు. 125—8—205—9—250 మరియు మామూలు కరువు భత్యము, మరియు ఉచిత నివాసమునకు బదులుగా అమలునందున్న నిబంధనలకు లోబడి కిరాయి అలవెన్సు యివ్వబడును.

6. నిజయము పొందిన అభ్యర్థులు హైదరాబాద్‌నందలి ఆంధ్రప్రదేశ్ ఫైర్ సర్వీస్ స్టేట్ ట్రెయినింగ్ స్కూలునందు క్షేత్ర కార్యక్రమాలు తెలుపబడగల వేరయందు చేరవలసియుండును.

ఎం. ఇ. రెడ్డి,
డైరెక్టర్ ఆఫ్ ఫైర్ సర్వీసెస్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్.

ప్రకటన

పద్మా ఫైనాన్స్ కార్పొరేషను సంతపేట (Regd 846) నెల్లూరు. మాటెనిషియల్ సేవింగ్స్‌స్కీము 11వ డ్రా యొక్క 'డ్రా' ఫలితములు(4—5—74)

CC నెం.	పేరు	వూరు
1038	చిన్నపరాధాకృష్ణయ్య	నెల్లూరు.
1539	మాదాలచిన్నన్ను	సీతారాంపురం
373	పి. నారాయణరెడ్డి	ఎ. నక్కలదిన్నె
		ప్రొద్దుటూరు
227	స్వామిసెట్టి లక్ష్మీతాయారు	విజయవాడ
1460	బొగ్గవరపువుదుమోశయ్య	నెల్లూరు-1

ఆర్. వి. రత్నం, మేనేజింగ్ పార్టనర్

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన

డిపార్టుమెంటల్ టెస్ట్స్—మే 1974

1974 మేలో నిర్వహించే డిపార్టుమెంటు టెస్టులకు హాల్‌టిక్కెట్లు అభ్యర్థులకు పంపడమైనవి. ఏ కారణముచే గాని అభ్యర్థులకు హాల్‌టిక్కెట్లు అందియుండక పోతే, వీరు సదరు పరీక్షల చీఫ్ సూపరింటెండెంట్‌లను సంప్రదించి, నామినల్ లిస్టులో వారిపేర్లు ఉన్నట్లయితే, తమ ప్రిసిడియర్ / గజిటెడ్ ఆఫీసరు నుండి పొందిన గుర్తింపు పత్రమును దాఖలుపర్చి పరీక్షలకు హాజరు కావచ్చును.

సింహాచలం దేవస్థానం

మోటారుకారు అమ్మకము

1965 సం. మోడలు అంబాసిడరు కారు ఎ పి ఎ 5155 రిజిస్టరు నెంబరు గలది అమ్మకము జరుపుటకు నిర్ణయము జరిగినది గాన సదరు కారు కొనదలచిన వారు, వారి యొక్క ధరను సీలు చేసిన కవరులో దిగువ సంతకము దారునికి 31.5.1974 సాయంత్రము 7 గంటలు లోపుగ పంపించవలెను. ప్రథమ డిపాజిట్టుగా సీట్లు కవరులో రు.500 దేవస్థానము ట్రజరీలో జమకట్టిన రసీదు జతపరుచవలెను. కవరు పైన "కారు క్వొటేషను" అని వ్రాయవలెను. కారును గురించి యితర వివరములు కావలసిన వారు దేవస్థానం ట్రాన్సుపోర్టు సూపరింటెండెంటు వారిని అడిగి కాని రాసి గాని తెలిసికొనవచ్చును.

(సం) టి.యస్.యస్.యన్. రాజు.
సింహాచలం, P.C. నెం530028 } కార్యనిర్వహణాధికారి (విశాఖ జిల్లా)

హోమియోపతి

హోమియోపతి వైద్య విధానమును తెలుగులో నేర్చుకొనండి. వివరములకు:—
Indian Homoeopathy institute,
Kumbakonam - 612001.

Books & Periodicals

Account Test (Andhra Pradesh) previous years Questions with Answers and Guides for: Part I, II. Executive Officers & P.W.D. officers, Tests available. Prospectus free. Account Test Institute, 12/1-B Police Commissioner's office Road, Egmore, Madras-600008.

లాటరీ టిక్కెట్లు

అన్ని రాష్ట్రముల లాటరీ సిండికేట్ టిక్కెట్లు లభించును. 100 టిక్కెట్లు 100 షీర్లు రు. 1.— 250 టిక్కెట్లు 100 షీర్లు రూ.2—50. 500 టిక్కెట్లు 100 షీర్లు రూ. 5.00. 1000 టిక్కెట్లు 100 షీర్లు రూ. 10—00 మరియు అన్ని రాష్ట్రాల లాటరీ టిక్కెట్లు లభించును. (పోస్టేజి అదనం) పొందుటకు వి.ఎం.ద్వారాపంపండి. శ్రీ గురు రాజ్ ఎంటర్ ప్రైజెస్, 61. మెయిన్ స్ట్రీట్, సెంట్రల్ స్ట్రీట్, మెయిన్, మద్రాసు—3.

Summons for Disposal of Suit

In Andhra Patrika of 24.4.74 Page 3 Column 6 a Suit Notice was published in the name of Addl. District & Sessions Judge Sirohi (Rajasthan). In this Notice please read:
1) (05 Pri 5) as (05 Rri 5)
2) 15th May 74 at 11 A.M. as 15th May 74 at 7 A.M.

Addl. District & Sessions Judge.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఆంధ్రప్రదేశ్ సర్వే అండ్ లాండు రికార్డ్సు డిపార్టుమెంటు

బెండరు నోటీసు

అనంతపూరు జిల్లా, కళ్యాణదుర్గ్, రాయదుర్గ్ అనంతపూరు తాలూకాలలోని (గ్రామములకు సర్వేరాళ్లు నాట్టు చేయుటకు నిజుచేసిన బెండర్లు డిప్యూటీ డైరెక్టరు, సర్వే మరియు లాండు రికార్డ్సు, హైదరాబాదు వారికి చేరిచిన కోరబడుచున్నవి.

సదరు బెండర్లు ఈ క్రింద సంతకము చేసిన వారి పేరుగల చిరునామాకు పంపవలసినదిగా కోరడమైనది. బెండర్లు డైరెక్టరు, సెటిల్‌మెంటు, సర్వే మరియు లాండు రికార్డ్సు, హైదరాబాదు వారి ఆఫీసులో చేరుటకు ఆఖరుతేది 10—6—74 సాయంత్రం 3 గంటలు. బెండర్లు 10—6—74 తేది సాయంత్రము 4 గంటలకు సదరు ఆఫీసులో తెరువబడును. అవసరమైన బెండరు ఫారములు, మిగత సమాచారము ఈ కార్యాలయము నుండి దరఖాస్తు మీద ఆఫీసు పనిచేయు రోజులలో పొందవచ్చును.

ఏ మనోహరరావు,
డిప్యూటీ డైరెక్టరు,
సర్వే మరియు లాండు రికార్డ్సు,
హైదరాబాదు.

సమ్మె నోటీసు ఉపసంహరిస్తే చర్చలు

పునరుద్ధరణ: ఫెర్నాండెజ్‌కు మిశ్రా లేఖ

న్యూఢిల్లీ, మే 8: రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా శ్రీ జార్జి ఫెర్నాండెజ్‌కు నిన్న ఒకలేఖ వ్రాస్తూ "ఈ అఖరు నిముషంలో నయినా సమ్మె నోటీసు మీరు ఉపసంహరించుకొని చిత్తశుద్ధితో కూడిన నిర్మాణాత్మకమైన వైఖరిని అనుసరించినట్లయితే మన చర్చలను పునఃప్రారంభించి ఒక పరిష్కారానికి రావడం సాధ్యంకాగలదు" అని పేర్కొన్నారు.

"కార్మికోద్యమంలో రాజకీయ దుందుడుకుతనానికి చోటులేదని నా గట్టి అభిప్రాయం. యిప్పటికయినా, మరింత ఆలస్యం కాక ముందే, మీ వైఖరిని మీరు పునఃపరిశీలించుకొని, మీ లిఖితమయిన చర్యను ఉపసంహరించుకోగలరని ఆశిస్తున్నాను" అని కూడా శ్రీ మిశ్రా తన లేఖలో తెలిపారు.

శ్రీ ఫెర్నాండెజ్ మే 3వ తేదీన (ప్రధాన మంత్రికి, రైల్వేమంత్రికి వ్రాసిన లేఖకు సమాధానంగా శ్రీ మిశ్రా ఈ లేఖ వ్రాశారు.

(ద్రవ్యోల్బణాన్ని నిరోధించవలసిన ఆవశ్యకతను శ్రీ ఫెర్నాండెజ్ గుర్తించగలరని జాతీయ ఆర్థికాభివృద్ధికు దెబ్బను నివారించడంలో తాయత్కులు కృషి చేయగలరని నాను ఆశిస్తున్నానని శ్రీ మిశ్రా అన్నారు. "రైల్వేలలో సార్వత్రిక సమ్మెను మీరు నివారించగలరని దేశం ఎదురు చూస్తోంది. సమ్మె మార్గాన్ని అనుసరించడంవల్ల మీరు చెప్పినట్లు రైల్వేలకేకాకుండా జాతియావత్తుకు వినాశనం ఏర్పడగలదు. రైల్వేలను, జాతిని ఈ స్థితికి మీరు గురి చేయుబోరని నేను నిశ్చయిస్తున్నాను" అని శ్రీ మిశ్రా తన లేఖలో వివరించారు.

పూర్తి సమ్మె: కార్యాచరణ సంఘం ప్రకటన

న్యూఢిల్లీ, మే 8: రైల్వే ఉద్యోగుల పోరాటానికి సంబంధించిన జాతీయ సమన్వయ సంఘపు కార్యాచరణ సంఘం నిన్న ఒక ప్రకటన చేస్తూ రైల్వేలలో అశాంతి, సమ్మె నిస్తబ్దతమవుతోందని మే 8వ పూర్తి సమ్మె జరుగుతుందని తెలియజేసింది. రైల్వేసిబ్బంది నాయకుల విడుదల జరగాలన్న సమన్వయ సంఘం కోర్కెను (ప్రభుత్వం పూర్తిగా తోసిపుచ్చినదని, అరెస్టయే వారి సంఖ్య పెరుగుతోందని, యిప్పటికే 5000 మంది జైళ్లలో ఉన్నారని సంఘం పేర్కొన్నది.

ఉద్యోగుల కోర్కెలలో అరెంటని (ప్రభుత్వం ఒప్పుకొన్నదని రైల్వే మంత్రిత్వశాఖ వాదన పూర్తిగా తప్పు అని, ఆందుచేత (ప్రభుత్వం, రైల్వేబోర్డు చేసే తప్పు (ప్రచారము మూలంగా పెచదారి పట్టవద్దని ఉద్యోగులకు సంఘం విజ్ఞప్తి చేసింది.

భయం వలదు: ఫెర్నాండెజ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 8: రైల్వే సిబ్బంది సమ్మెక్యంగా, దృఢంగా వుండాలని, బెదిరింపులకు భయపడరాదని రైల్వే సిబ్బంది పోరాట జాతీయ సమన్వయ సంఘం కన్వీనర్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నిన్న విజ్ఞప్తి చేశారు.

రైల్వే సిబ్బంది సమ్మె (ప్రారంభం కానున్న తరుణంలో తిహార్ జైలు నుంచి సంచలన పట్టుగా ఈ సందేశం ఎచ్చింది. రైల్వే సిబ్బంది పోరాటాన్ని విచ్ఛిన్నం చేయడానికి (ప్రభుత్వం తన నిస్సహాయ (ప్రయత్నాలను ఎంతకాలం కొనసాగిస్తుందో తమకు తెలియదని, కాని సమ్మెక్య కార్యాచరణను విచ్ఛిన్నం చేయగల శక్తి ఈ భూమిపై ఎవ్వరికీలేదని (ప్రతి రైల్వే కార్మికుడు గుర్తుంచుకొనాలని ఆయన అన్నారు.

ఢిల్లీ అల్లర్లపై దర్యాప్తు: దీక్షిత్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 8: ఢిల్లీలో గత ఆదివారం నాడు జరిగిన మత కలహాలపై దర్యాప్తు జరిపేందుకు ఉన్నత స్థాయిలో సంఘాన్ని నియమించడానికి (ప్రభుత్వం నిశ్చయించినదని నిన్న లోక్‌సభలో చీఫ్‌మినిస్టరు శ్రీ హెచ్. కె. ఎల్. భగత్ (ప్రకటించారు.

ఢిల్లీఅల్లర్లపై న్యాయ విచారణ జరుపాలని జన సంఘం నాయకుడు శ్రీ ఎ. బి. వాజపాయ్ విజ్ఞప్తి చేశారు.

నేరస్థులను (ప్రభుత్వం శిక్షించాలని, 1947 తర్వాత ఢిల్లీలో ఇంత పెద్దఎత్తున మతకలహాలు సంభవించడం ఇదే (ప్రథమమని (ప్రజల (ప్రాణాలను ఆస్తులను రక్షించడంలో (ప్రభుత్వం విఫలమైందని ఆయన అన్నారు.

ఆమోదించిన కొట్లాటలలో 10 మంది కంటే ఎక్కువ మంది మరణించారని అనేక వందల మంది గాయపడ్డారని వాజపాయ్ తెలిపారు.

ఢిల్లీఅల్లర్లను అదుపు చేసేందుకు సకాలంలో తగు చర్యలు తీసుకోనడంలో (ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ (ప్రభుత్వాన్ని అభిశంసించడానికి (ప్రతిపక్షాలతెచ్చిన నాయిదా తీర్మానం నిన్న లోక్‌సభలో వీగిపోయింది.

—:o:—

అత్యవసర సరుకుల రవాణాకు ఏర్పాట్లు

(ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

హైదరాబాదు, మే 8: డీసెల్ నూనె పెట్రోలుతో సహా అన్ని అత్యవసర సరుకులను రైల్వే ఉద్యోగుల సమ్మె కాలంలో రవాణా చేయడానికి (ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. వీటిని (ప్రత్యేకంగా (లక్కులలోను, (ప్రత్యేక రైళ్లలోను రవాణా చేస్తారని రాష్ట్ర (ప్రభుత్వ (ప్రధాన కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్ నిన్న వెల్లడించారు.

తమ అధ్యక్షతన గల సమన్వయ సంఘం మొదటి సమావేశం తరువాత శ్రీ భగవాన్‌దాస్ విలేకరులతో (ప్రసంగించారు. సమన్వయ సంఘంలో దక్షిణ మధ్యరైల్వే జనరల్‌మేనేజర్, పోలీసు ఐ. జి, డి. ఐ. జి. సికింద్రాబాద్ ప్రాంతం బ్రిగేడియర్‌లు సభ్యులు.

ఉద్యోగ సంఘాలలో ఒకసంఘంసభ్యులు సమ్మెలో చేరటంలేదని ఆ సంఘ సభ్యులలో సెలవులలో వున్నవారు కూడా తిరిగి వచ్చారని శ్రీ దాస్ తెలిపారు.

—:o:—

సమ్మెకు గార్డుల వైముఖ్యం

విజయవాడ, మే 8: రేపటి నుంచి జరిగే రైల్వే సిబ్బంది సమ్మెలో తమ సంఘం సభ్యులు పాల్గొనడం లేదని అఖిలభారత గార్డులకవున్సిల్ విజయవాడశాఖ కార్యదర్శి శ్రీ జి. ఎస్. ఆర్. మూర్తి నిన్నన్నిక్కడ ఒక (ప్రకటనలో తెలియజేశారు.

అఖిలభారత గార్డుల కవున్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్. పి. యాదవ్ (ఎమ్. పి.) తీసుకున్న నిర్ణయం మేరకు విజయవాడ శాఖ సభ్యులు సమ్మెలో పాల్గొనరాదని ఏకగ్రీవంగా తీర్మానించారని శ్రీ మూర్తి (ప్రకటించారు.

—:o:—

ఫిష్‌ప్లేట్ల తొలగింపు

(విశాఖపట్నం, మే 8: క్వింట్రుకు మూడు కిలోమీటర్ల దూరంలోగల కెనవాడ్ స్టేషన్ సమీపాన కొన్ని ఫిష్‌ప్లేట్లు తొలగించబడినవి.

ఇది విద్రోహచర్య అవునో కాదో రైల్వే అధికారులు ఇంకా నిర్ణయించలేదు.

లాల్‌గూడా కార్మికుల బైఠాయింపు (ప్రదర్శన

హైదరాబాదు, మే 8: లాల్‌గూడా రైల్వే వర్క్‌షాపుకు చెందిన 3 వేలమంది కార్మికులు తమ నాయకుల అరెస్టుకు నిరసనగా నిన్న బైఠాయింపు (ప్రదర్శన జరిపారు.

స్టేషన్లకు తాళాలు

తిరువేంద్రం, మే 8: తిరువేంద్రం క్వీలన్ విభాగంలోఆజాంకుట్టం, మురుక్కుపూజా రైల్వే స్టేషన్‌లో విధి నిర్వహణలోవున్న స్టేషన్ మాస్టర్లు నిన్న సాయంత్రం స్టేషన్‌లకు తాళాలువేసి యిండ్లకు వెళ్లిపోయారని రైల్వే వర్గాల ద్వారా తెలిసింది. దాదాపు క్వీలన్ స్వాసంజరురైలు ఒక గంటసేపు ఆగిపోయింది.

దక్షిణ రైల్వేలో సమూహంగా రైళ్లనడక

మద్రాసు, మే 8: గతినాలుగు రోజులుగా వ్రణదోహదర్యలు జరుగుతున్నందున, దక్షిణ రైల్వేలోని పాసింజర్ రైళ్లను సమూహంగా నడుపుతున్నట్లు రైల్వే జనరల్ మేనేజరు శ్రీ వి. రామనాథన్ నిన్న ఇక్కడ చెప్పారు. ఒకే వైపు వెళ్లే రైళ్లను సమూహంగా చేస్తారని, వాటికి ముందు పోలీసు సిబ్బందితో రైళ్లు ఉంటాయని ఆయన చెప్పారు. (ప్రయాణికుల భద్రతకోసం రైళ్లు తక్కువ వేగంతో నడుపుతారు. ఇలాంటి మొదటి సమూహ రైళ్లు నిన్న బయలుదేరాయి.

—:o:—

మున్సిపల్ సిబ్బంది నాయకుని అరెస్టు

విజయవాడ, మే 8: విజయవాడ మునిసిపల్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఆధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ మినిస్టీరియల్ సంఘం కార్యదర్శి శ్రీ కె. కె. గుప్తాను మొన్నరాత్రి పోలీసులు అరెస్టు చేశారు.

రైల్వే ఉద్యోగుల సమ్మె దృష్ట్యా జరిగినట్లు చెప్పబడుతున్న ఈ అరెస్టును విజయవాడ మునిసిపల్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం నిన్న ఖండించింది. బల్లాట్ఏర్స్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ ఎం. రామమోహనరావు, సిటీ టీచర్స్‌గిల్డ్ కార్యదర్శి శ్రీ ఎం. గోపాలకృష్ణమూర్తి, విజయవాడ మునిసిపల్ ఉపాధ్యాయి సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ పి. రామకోటేశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ బిల్లు కలెక్టర్ల సంఘం (ప్రధాన కార్యదర్శి శ్రీ బి. సుందరరావు కూడా ఈ అరెస్టును ఖండిస్తూ (ప్రకటనలు చేశారు.

—:o:—

ఒలవకోట డివిజన్‌లో మెరుపు సమ్మె కొనసాగింపు

కోజికోడ్, మే 8: దక్షిణరైల్వేలోని ఒలవకోట డివిజన్‌లో రైల్వే ఉద్యోగుల మొన్న (ప్రారంభించిన మెరుపు సమ్మె నిన్న కూడా కొనసాగడంతో ఆ డివిజనులో నిన్న కూడా ఒక్కరైలు నడవలేదు.

మహనీయులు నాటకానికి ఉత్తమ బహుమతి

కాకినాడ, మే 8: తూర్పు గోదావరి జిల్లా గెడ్డనాపల్లిలో పంతం పద్మనాభంనాటక కళాపరిషత్ పోటీలు ఇటీవల జరిగాయి.

ఉత్తమ (ప్రదర్శన: బాపట్ల ఫైన్ ఆర్ట్స్ థియేటర్స్‌వారి మహనీయులు, వేయి రూపాయలు నగదు బహుమతి లోలింగు షీల్డు.

ద్వితీయ (ప్రదర్శన విశాఖపట్నం రావూజీ పాడక్షన్‌వారి తరంగాలు 5 వందల రూపాయలు.

తృతీయ బహుమతి హైదరాబాద్ కళారాధనవారి వెల్లువ: మూడువందల రూపాయల నగదు బహుమతి నటనలో పి. ఎల్. నారాయణకు నూరు రూపాయలు బహుమతి యిచ్చారు. పోటీలో పది నాటకాలు (ప్రదర్శించారు. (ప్రతినాటకానికి 200 రూపాయలు బహూకరించారు.

పోటీలకు శ్రీ పంతం రాజారావు (ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ పంతం పద్మనాభం ఎం. ఎల్. ఎ. స్వాగతం పలికారు.

ఆఖరులోజున శ్రీ సూర్య(ప్రకాశరావు అధ్యక్షతన నటీనటులుగోష్ఠి జరిగింది. బహుమతి (ప్రదానోత్సవ సభకు మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీకబాపురెడ్డి, శ్రీ గరిమెళ్ల శ్రీ రామమూర్తి (ప్రసంగించారు. శ్రీ పంతం మోహనరావు వందన సమర్పణ చేశారు.

—:o:—

అన్నవరంలో సత్యనారాయణ స్వామి కళ్యాణ మహోత్సవం

పెద్దాపురం, మే 8: తూర్పుగోదావరిజిల్లా అన్నవరంలోని రత్నగిరి పై శ్రీ వీరవేంకట సత్యనారాయణస్వామి వారి కళ్యాణ మహోత్సవం, మే2వ తేదీన వైభవోపేతంగా జరిగినది.

దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పగడాల వెంకటరంగం, దేవస్థానం సూపరింటెండెంటు శ్రీ ఎస్. సాంబమూర్తి, ఆఫీసు సూపరింటెండెంట్లు శ్రీ దూర్వాసుల వెంకట సుబ్బారావు, శ్రీ బంటుమిల్లి వీరభద్రరావు, శ్రీ ఎస్. ఎస్. ఎస్. రాజు, సిబ్బంది సహకారముతో యాత్రికులకు చక్కని ఏర్పాట్లు చేశారు.

అన్నవరం దేవస్థానం (ట్రస్టు బోర్డు చైర్మన్ శ్రీ ఎస్. ఆర్. వి. వి. కృష్ణంరాజు, సభ్యులు శ్రీ పర్వత వెంకట సరసింహారావు, శ్రీ బండారుఅప్పారావు శ్రీ కలగ రంభ(ప్రసాద్ శ్రీ బస్సు వెంకట్రావు కల్యాణ మహోత్సవానికి హాజరై ఏర్పాట్లు పరిశీలించారు.

స్వ.వి

బీహార్‌లో 24 మంది శాసనసభ్యుల రాజీనామా

పాట్నా, మే 8: విద్యార్థి కార్యాచరణ సంఘం వారు "విధానసభరద్దు సప్తాహాన్ని" పాటిస్తున్న సందర్భంగా బీహార్ శాసనసభలో 18 మంది జనసంఘం సభ్యులు, ఆర్గురు ఎస్. ఎస్. పి. సభ్యులు తమ శాసన సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు.

ఆర్గురు ఎస్. ఎస్. పి. శాసన సభ్యులు శ్రీ కర్పూరీఠాకూర్ నాయకత్వాన సభాపతి శ్రీ హరినాథ్‌మిశ్రాను కలుసుకొని తమ రాజీనామా పత్రాలను వారికి సమర్పించారు.

జనసంఘం శాసన సభ్యులు కూడా శాసన సభాకార్యదర్శికి తమ రాజీనామాలను అందజేశారు. ఎస్. ఎస్. పి. శాసనసభ్యులు దళవారీగా రాజీనామాలు చేయాలని మొన్ననే నిర్ణయించుకున్నారు. రాష్ట్ర శాసన సభలో ఎస్. ఎస్. పి.కి 17 స్థానాలు జనసంఘానికి 24 స్థానాలు ఉన్నాయి. ఆర్గురు జనసంఘంసభ్యులు పార్టీలోలేరు.

సంస్థాకాంగ్రెసు పార్టీ కూడా తమ శాసన సభ్యులను వారంలోగా రాజీనామా చేయాలని ఆదేశించింది.

నూజివీడు డ్రిల్లు మాస్టర్‌కు యావజ్జీవకారాగారం

నూజివీడు, మే 8: నూజివీడు బల్లి పట్నపు ఉన్నత పాఠశాలలో డ్రిల్లు ఉపాధ్యాయుడుగా పని చేసు వీరమాచనేని సూర్యనారాయణకు కృష్ణాజిల్లా సెషన్సు జడ్జి శ్రీ ఖ్యాసాహెబ్ యావజ్జీవకారాగారం విధించారు. ఐ. పి. సి. 307 సెక్షను క్రింద అయిదు సంవత్సరాలు జైలు శిక్ష విధించారు. శిక్షలు వికాలమంతా అనుభవించారు. ముద్దాయి 29—2—72 న నూజివీడు జి. పి. ఉన్నత పాఠశాలముందు ప్రభుత్వంలో నలుగురి పాడిచేశాడు. ఇద్దరు మరణించారు. ఇద్దరికి గాయాలయాయి.

రెండవ పని విద్యార్థినులో పట్టిన ఘర్షణలో 28—2—42 న పాఠశాలలో పిల్లం వెంకటేశ్వరరావు అనే విద్యార్థిని ముద్దాయి మరి కొందరు ఉపాధ్యాయులు కొట్టారట. మరోరోజు ఉదయం ఆ విద్యార్థి తాలూకు వారు (ప్రధానోపాధ్యాయునితో విషయం చెప్పుదామని వచ్చారు. ముద్దాయి బయటకు వస్తున్నాడు. ఆయనను ఆపి విద్యార్థిని ఎందుకు కొట్టారని (ప్రశ్నించారట. ముద్దాయి ఆగ్రహపడ చెప్పేడట. క్షణకాలాన్ని ఓపి వారిని విచక్షణా రహితంగా పొడిచాడట. విల్లం రామారావు, చేబట్రోలు ఆంజనేయం కత్తిపోట్లవల్ల మరణించారు. కృష్ణమూర్తి కోటేశ్వరరావు, పిల్లం (ప్రసాదులకు కత్తిపోట్లు తగిలాయి. నూజివీడు పోలీసు స్టేషనులో కేసు నమోదు చేశారు. సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ ఎం. బి. రంజిత్, ఇన్స్పెక్టరు శ్రీ కె. సాంబశివమోహన్‌లు దర్యాప్తు చేశారు. డి. వై. ఎస్. పి. శ్రీ ఎస్. సుబ్బారాయుడు పర్యవేక్షించారు.

6 వేలమంది అరెస్టు

న్యూఢిల్లీ, మే 8: రైల్వే ఉద్యోగుల సమ్మె సందర్భంగా దేశమంతటా దాదాపు 6000 మందిని అరెస్టు చేశారు.

ఇందులో ఎక్కువ మందిని అంటే 1800 మందిని పశ్చిమ బెంగాల్‌లోనే అరెస్టు చేశారు.

పశ్చిమబెంగాల్‌లో అరెస్టయిన వారిలో రైల్వే ఉద్యోగులు 125 మంది, భటులు 1625 మంది ఉన్నారు. గుజరాత్‌లో వేయి మంది రైల్వే కార్మికులు సహా 1323మందిని, యు. పి. లో 750 మందిని, తమిళనాడులో 370 మందిని, మధ్యప్రదేశ్‌లో 300 మందిని, పంజాబ్‌లో 246 మందిని, మహారాష్ట్రలో 232 మందిని, ఆంధ్రప్రదేశ్‌లో 210 మందిని, బీహార్‌లో 174 మందిని, హర్యానాలో 155 మందిని, ఒరిస్సాలో 73 మందిని, కర్నాటకలో 51 మందిని అరెస్టు చేశారు.

—:o:—

బొంబాయి, మే 8: బుద్ధ జయంతి కారణంగా బొంబాయిలోని అన్ని మార్కెట్లు నేడు మూసివేశారు.

చిత్తరంజన్‌దాస్ సతీమణి మృతి

కలకత్తా, మే 8: స్వర్గీయ దేశబంధు చిత్తరంజన్‌దాస్ సతీమణి శ్రీమతి బసంతీ దేవి నిన్న మధ్యాహ్నం దక్షిణ కలకత్తాలోని ఆమె గృహంలో మరణించారు. ఆమె చాలా కాలంగా అస్వస్థులుగా ఉన్నారు.

—:o:—

కలకత్తా, మే 8: పోలీసు సిబ్బందిలో దిక్కరించి అరెస్టయిన 26 మంది రాష్ట్ర నామక్షత్ర అగ్ర నాయకులను ఉపయోగించి విడుదల చేశారు.

స్వ.వి

వివిధ రాష్ట్రాలలో బందోబస్తు చర్యలు

మద్రాసు, మే 8: నేటి నుంచి తలపెట్టనున్న రైల్వే సిబ్బంది సమ్మెలో తమ సంఘం సభ్యులు పాల్గొనడం లేదని అఖిలభారత గార్డులకవున్సిల్ విజయవాడశాఖ కార్యదర్శి శ్రీ జి. ఎస్. ఆర్. మూర్తి నిన్నన్నిక్కడ ఒక (ప్రకటనలో తెలియజేశారు.

అఖిలభారత గార్డుల కవున్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్. పి. యాదవ్ (ఎమ్. పి.) తీసుకున్న నిర్ణయం మేరకు విజయవాడ శాఖ సభ్యులు సమ్మెలో పాల్గొనరాదని ఏకగ్రీవంగా తీర్మానించారని శ్రీ మూర్తి (ప్రకటించారు.

—:o:—

ఫిష్‌ప్లేట్ల తొలగింపు

(విశాఖపట్నం, మే 8: క్విం



శ్రీ సేఠీపై అధిష్ఠాన వర్గానికి పూర్తి విశ్వాసం

భోపాల్, మే 8 : మధ్యప్రదేశ్ నాయకత్వం మార్పును గురించి కాంగ్రెస్ అధిష్ఠాన వర్గం ఆలోచించడంలేదని, ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేఠికి అధిష్ఠానవర్గం మద్దతు పూర్తిగాకలదని కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మ నేడిచ్చట చెప్పారు.

మధ్యప్రదేశ్‌లోని చీలికవర్గం కాంగ్రెస్ వాదులు చేస్తున్న ప్రయత్నాలు, అభ్యర్థనలను గురించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ శర్మ పై సమాధానం చెప్పారు.

"ముఖ్యమంత్రి పదవికి మీ పేరును కొందరు సూచిస్తున్నారు" అని ఒక విలేఖరి ఉదాహరించగా "కాంగ్రెస్ అధ్యక్షుణ్ణి ఏ రాష్ట్రానికి అయినా ముఖ్యమంత్రినిచేస్తే అది చెడ్డరోజు కాగలదు. చెడ్డ సాంప్రదాయం కాగలదు" అని శ్రీ శర్మ సమాధానమిచ్చారు. అంతేకాదు. కాంగ్రెస్ అధ్యక్షుడు పదవీవిరమణ చేసినతర్వాత ముఖ్యమంత్రికావడానికి వీలులేదని ఆంక్ష పెట్టాలనేది నా వ్యక్తిగతాభిప్రాయం" అని కూడా అన్నారు.

డాక్టరు శర్మ సంతపనిమీద రెండు రోజులు స్వస్థలంలో వుండడానికిగాను నే డిచ్చటికి వచ్చారు.

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూర్వలో ఆంధ్రపత్రిక దినపత్రిక, సచిత్రవారపత్రిక మరియు భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండర్లు కావలెను.

	బిల్లా
నెనుమంత్ర	పశ్చిమ గోదావరి
పెరవలి	,,
కానూరు	,,
కామవరపుకోట	,,
కడియం	తూర్పు గోదావరి
కోటిపల్లి	,,
యానాం	,,

మేనేజరు, ఆంధ్రపత్రిక.

అర్చక పరీక్షలు

ముఖ్య ప్రకటన

1974 మే 13, 14, 15 తేదీలలో జరుగు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అర్చక ఎగ్జామినేషన్స్ బోర్డు వారిచే జరుపబడు అర్చక, ఆచార్య, మహాదాచార్య పరీక్షలకు హాజరగుటకు హాల్ టిక్కెట్లు, ఆయా పరీక్షా కేంద్రములలో 11–5–1974 న తేదీ నుండి, సదరు కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ వారినుండి తీసుకోనవచ్చును.

1. సింహాచల పరీక్షాకేంద్రమునకు– చీఫ్ సూపరింటెండెంట్— ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామివారి దేవస్థానం, సింహాచలం

2. పానాల పరీక్షా కేంద్రమునకు: చీఫ్ సూపరింటెండెంట్, అసిస్టెంట్ కమిషనర్, ఎండోమెంట్స్ డిపార్టుమెంటు, కాకినాడ.

3. శ్రీ కాళహస్తి పరీక్షా కేంద్రమునకు: చీఫ్ సూపరింటెండెంట్, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీకాళహస్తీశ్వరస్వామివారి దేవస్థానం, శ్రీకాళహస్తి.

4. యాదగిరిగుట్ట పరీక్షా కేంద్రమునకు: చీఫ్ సూపరింటెండెంట్ — ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, యాదగిరిగుట్ట.

(సం. అనుముల రామనాథశాస్త్రి,
చైర్మన్, అర్చక ఎగ్జామినేషన్స్‌బోర్డు.

కనబడుటలేదు

నాన్నా! మీరు ఎక్కడఉన్నా వెంటనేరావలసినది. అమ్మ, పిల్లలు చాలా దిగులుతో మంచముమీద ఉన్నారు. డబ్బు ఏమైనా కావలసినచో అడ్రసు తెలియజేస్తే పంపగలము.

పక్కన ఫోటోలోని వారి ఆచూకీ తెలిపి బట్టబెట్టినవారికి రు. 100 లు బహుమతి మరియు ఖర్చులు ఇవ్వబడును.

బి. విశ్వనాథం,
అజ్జికొల్లు, పోస్టు, మనవర్తి తాలూకా,
మహబూబ్‌నగర్ జిల్లా.

దక్షిణ రైల్వే

భయపెట్టబడుచున్న రైల్వే సమ్మె

లెవల్ క్రాసింగ్ గేట్ల ద్వారా ప్రయాణముచేయుచున్న రోడ్డు రవాణా బండ్ల ప్రయాణీకులకు

హెచ్చరిక

1974 మే నెల 8 వ తేదీ ఉదయము 6 గంటలనుండి రైల్వే పనివారిచే జరుపబడుతుందని భయపెట్టబడుచున్న సమ్మెకాలమునందు సాధారణముగా గేట్‌మెన్‌చే అదుపుపరచబడుచూ, స్టేషనులవద్ద మరియు స్టేషనులకు మధ్య నెలకొల్పబడియున్న రైల్వే లెవల్ క్రాసింగు గేట్లలో కొన్నింటివద్ద అప్పుడప్పుగాని లేక నిరవధికముగా గాని పనివాండ్రు లేకుండా పోవచ్చును. ఇట్టి కాలమునందు, యీ లెవల్ క్రాసింగుల ద్వారా రాకపోకలు యథాతథముగా అనుమతింపబడుటకై యీ గేట్లు భద్రముగా తెరిచి వుంచబడును. ఇట్టి కాలమునందు యీ గేట్లు పనివారిచే నిర్వహింపబడవు గావున రోడ్డు రవాణా బండ్ల (డ్రైవర్లు) లు క్రింద తెలుపబడిన ప్రకారము ప్రత్యేక శ్రద్ధలు తీసికొన గోరబడుచున్నారు.

(1) లెవల్ క్రాసింగులకు సమీపమున ఆగుట, ఆటుపైన యిరువైపుల— యెటునుండి గాని రైలు సమీపించలేదని నిర్ధారణ చేసికొనుట.

(2) ఎట్టి పరిస్థితులలోగాని వారు తమ బండ్లు లెవల్ క్రాసింగులందు కదలక నిల్చిపోకుండా చూచుకొనుట.

తమ అదుపులోలేని పరిస్థితుల కారణముగా రోడు ఉపయోగించు ప్రయాణీకులకు, ఇబ్బందులకు కలుగగల యిబ్బందులకు రైల్వే అడ్మినిస్ట్రేషన్ వారు యెంతో విచారింపబడుచున్నారు. రోడు ప్రయాణీకులు, వారు పనివారు లేని లెవల్ క్రాసింగు సమీపించుచున్నారని తెలియుటకై, వారి క్షేమమునకొరకు యిట్టి లెవల్ క్రాసింగుల వద్ద ప్రత్యేకముగా రోడ్డులకూడా పెట్టబడుచున్నవి.

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్

దగ్గుతో బాధపడే వారికి ముఖ్యమైన గమనిక!

మీరు గనుక దగ్గుతో బాధపడుతున్నట్లైతే, మీకు ఎటువంటి కఫ్ మిక్స్చర్ కావాలంటే, అది మీ రొమ్ములోనికంటా చొచ్చుకొని కిక్కిరిసియున్న కఫాన్ని దగ్గుని నిర్మూలించేది. విక్స్ ఫార్ములా 44 ఇటువంటి గుణాన్ని కలిగియున్నది.

అవును విక్స్ ఫార్ములా 44 తీసుకుంటూనే దాని ప్రభావం రొమ్ములోనికంటా చొచ్చుకొని పోయి శ్వాస తీయుటకు కష్టంగా ఉన్న కఫాన్ని బయటకి తీసి నష్టపరచగలదు. దగ్గు నంతి వెంటనే మరియు నిశ్చయంగా మీకు ఉపశమనాన్ని కలిగిస్తుంది.

రొమ్ములోనికి చొచ్చుకొనిపోయి కఫము నిర్మూలించును



నేడే
ఉదయం ఆటతో
ప్రారంభం

L. వింగశెట్టి సమర్పించు
నవశక్తి ప్రొడక్షన్స్

నీడ లేని ఆడది

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత
P. గంగాధరరావు
నిర్మాణత్వం
B.V. ప్రసాద్

మాటలు: కణ్వశ్రీ కెమెరా: S.S. లాల్
కళ: సూరన్న సంగీతం: సత్యం
కూర్పు: వీరప్ప

Varanki ARTS



SARADA

ఆంధ్ర: అన్నపూర్ణా
ఫిలింస్ డిస్ట్రిబ్యూటర్స్
నైజాం: నవభారత్
నైజాం: మాధవీ మూవీస్